1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

ఆదివారం ఫిబ్రవరి 16, 2025

సమావేశాలు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి దిక్సూచి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నవ తెలంగాణ వరంగల్

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు దిక్సూచిగా నిలుస్తాయని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అభిప్రాయపడ్డారు. శనివారం వరంగల్ నగరంలోని ఎల్‌బి నగర్‌లో గల మాసుంఅలీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో నిర్వహించిన పేరెంట్స్ సమావేశంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు వారి తల్లిదండ్రులలో కలెక్టర్ చిట్‌చాట్ నిర్వహించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 125 పాఠశాలల్లో శనివారం విద్యార్థి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. తల్లిదం డ్రులు ఉపాధ్యాయుల సమావేశం పాఠశాల పటిష్టతకు విద్యార్థి వికాసానికి సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తాయని, ఇలాంటి సమావేశాలు విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మధ్య ఆత్మీయ వారధిని నిలుస్తాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల చదువు ప్రవర్తన క్రమశిక్షణ తల్లిదండ్రులు తెలుసుకోవచ్చునని అన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు రానున్న పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణను అవలంబిస్తే విద్య తానంతట అదే వస్తుందని, విద్యార్థులకు ఉపాధ్యాయుల బోధన ఎంత అవసరమో తల్లిదండ్రుల పర్యవేక్షణ కూడా అంతే అవసరమని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు వారి నైపుణ్యాలను వెలికి తీసే కార్యక్రమా లను ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన తీరుపై కలెక్టర్ అడిగి తెలుసుకునే క్రమంలో బాగుందని విద్యార్థులు తల్లిదండ్రులు తెలుపగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వరంగల్ తహసిల్దార్ మహమ్మ ద్ ఇక్బాల్ పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

తహసీల్దార్ టి వెంకటస్వామి



నవతెలంగాణ-పర్వతగిరి

పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని తహసీల్దార్ టి వెంకటస్వామి సూచించారు. శనివారం మండలంలోని కొంకపాక స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎ.బిక్షపతి అధ్యక్షతన జరిగిన పేరెంట్ టీచర్స్ సమావేశానికి పరిశీలకులుగా పర్వతగిరి మండల తహసిల్దార్ టి. వెంకటస్వామి హాజరయ్యారు.ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఆయన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కుటుంబంలో ఒకరు గనుక ఉన్నత స్థాయికి చేరుకుంటే ఆ కుటుంబంలో వారితో పాటు వారి బంధుమిత్రులకు కూడా ఎంతో ఉపయోగంగా ఉంటుందని, అదొక ప్రేరణగా మిగులుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సద్గురు సేవాలాల్ మార్గం ఆదర్శనీయం

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-నెక్కొండ



లంబాడ గిరిజనుల హక్కుల సాధనకై కృషి చేసిన సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్‌ను గిరిజనులు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండ మండలం అజ్మీర మంగ్యాతండాలో సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మూడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బానోత్ రమేష్, గుగులోత్ గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాలకు ఎమ్మెల్యే దొంతి హాజరై మాట్లాడారు. గిరిజనుల ఆరాధ్యదైవమైన సద్గురు సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. గిరిజనులు తమ హక్కుల సాధన కోసం సేవాలాల్‌ను ఆదర్శంగా తీసుకుని హక్కులను సాధన కోసం సేవాలాల్ చూపిన బాటలో నడవాలన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణాధ్యక్షులు హరిప్రసాద్, మండల నాయకులు ఆవుల శ్రీనివాస్, చెన్నకేశవులు, సాయిక్రిష్ణ, డైరెక్టర్లు మహిపాల్‌రెడ్డి, కొమురయ్య, నైజాం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, గ్రామపార్టీ అధ్యక్షులు జనార్ధన్, తదితరులున్నారు.

వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ దళిత సంఘం ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో నూతనంగా ఎన్నికైన ఇల్లంద మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ గొడుగు బిక్షపతి, ఐలోని దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్‌లను పర్వతగిరి మండల కాంగ్రెస్ దళిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ఎస్సీ సెల్ కన్వీనర్ నరకుడు రవీందర్, మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువర్ణ బిక్షపతి, దండంపల్లి సైదులు, బోట్ల కనకరాజు, చల్ల వెంకటేశ్వర్లు, బోట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వరదలతో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతలు చేపట్టాలి

దెబ్బతిన్న కల్వర్టులు, రోడ్లను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలో ఇటీవల వర్షాకాలంలో వరదలకు దెబ్బతిన కల్వర్టులు, రోడ్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారధ శనివారం పరిశీలించారు. హామ్ ప్రాజెక్టులో భాగంగా ఎంపికైన ప్రధాన రోడ్లను, వరదలకు అత్యవసరంగా చేపట్టాల్సిన పనులను ఆర్అండ్‌బి డిఈఈ రమాదేవితో కలిసి శనివారం కలెక్టర్ పరిశీలించారు. నెక్కొండ- కేసముద్రం మార్గంలో వెంకటాపురం శివారులో దెబ్బతిన్న కల్వర్టును, నెక్కొండ-నర్సంపేట మార్గంలో పెట్రోల్‌పంపు వద్ద, నెక్కొండ-గూడూరు మార్గంలో



టేకులకుంటతండా వద్ద దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులను కలెక్టర్ పరిశీలించారు. రహదారులశాఖ ఆధ్వర్యంలో అత్యవరసరంగా చేపట్టాల్సిన పనులపై నివేదికపై క్షేత్రస్థాయిలో పరిశీలించి నిధుల మంజూరు కలెక్టర్ సిఫారసు చేయనున్నట్లు డిఈఈ రమాదేవి తెలిపారు. హామ్ ప్రాజెక్టులో భాగంగా వరంగల్ జిల్లాలో ఎంపికైన ప్రధాన రోడ్లను సైతం కలెక్టర్ పరిశీలించినట్లు చెప్పారు. నెక్కొండ -వరంగల్, నెక్కొండ-గూడూరు, నెక్కొండ-కేసముద్రం, నెక్కొండ-నర్సంపేట మార్గాల్లో దెబ్బతినచోట్ల అత్యవసరంగా చేపట్టాల్సిన పనులను గుర్తించి పనులు ప్రారంభించాలని కలెక్టర్ సూచించినట్లు చెప్పారు. వెంకటాపురం మరికొన్ని పైపులు ఏర్పాటుతోపాటు బీటీ వేయించేలా, దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేపట్టనున్నట్లు చెప్పారు. కలెక్టర్ వెంట డిఈఈ రమాదేవి, ఏఈ గోపి ఉన్నారు.

బంజారుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

బంజారుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్‌ను ఎంతో విశ్వాసం కలిగి పూజిస్తారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మండల పరిధిలోని కల్లెడ గ్రామంలో మండల ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో (శనివారం శీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవమని, అతను హిందూధర్మం గొప్పతనం



బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుసుడయ్యారని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుందని, ప్రతీ లంబాడీ, గిరిజన బిడ్డ కూడా సేవాలాల్ బోధనలు ఆచరిస్తూ మహోన్నతమైన స్థానాన్ని చేరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర బంజారా అధ్యక్షుడు బాబూసింగ్ చౌన్ మహారాజ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్, ప్రజాప్రతినిదులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బంజారా సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

సీఆర్పీల కుటుంబాలను ఆదుకోవాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

మెదక్ జిల్లా చేగుంట మండలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిఆర్పి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వరంగల్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు సుద్దాల ఆనందం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో శనివారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆనందం మాట్లాడుతూ చేగుంట మండల పరిధిలో సీఆర్పీలుగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు



రమేష్, శ్రీనివాస్ పాఠశాలలో పనులు ముగించుకొని విద్య వనరుల కేంద్రానికి వస్తుండగా ప్రమాదంలో అకాల మరణం చెందారని అన్నారు. మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రభుత్వం రూ.20లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఏ సునీత, జ్యోతి, శ్రీ మాత, రవి, విజయ్, ఎస్ఎస్ఏ ఉద్యోగులు నివాళులు అర్పించారు.

రాష్ట్రస్థాయి ఒలంపియాడ్‌లో 'రవిచంద్ర' విద్యార్థులు

నవతెలంగాణ-సంగెం

రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఎస్ఆర్ఎఫ్ తెలంగాణ బిగ్గెస్ట్ ఒలంపియాడ్‌లో మండల కేంద్రంలోని రవిచంద్ర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు పాఠశాల ఇంచార్జ్ గాయపు తిరుపతిరెడ్డి తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న జి హాని, డి సౌమిక నాలుగో తరగతి చదువుతున్న పి వరుణ్ తేజ్ లు రాష్ట్రస్థాయి



ర్యాంకులు సాధించి విజేతలుగా నిలిచారని అన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కాసం చంద్రారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ క్రాంతికుమార్ అభినందించారని తెలిపారు.

విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివాలి

అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నవతెలంగాణ-సంగెం

ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను కష్టపడి చదివి, ఇష్టంగా మార్చుకొని పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పేరు తేవాలని అదనపు కలెక్టర్ సంధ్యా రాణి అన్నారు. మండలంలోని జడ్పీ హెచ్ఎస్ మొండ్రాయి పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో ఆమె పాల్గొని పదో తరగతి విద్యార్థులకు సూచనలు



సలహాలు ఇచ్చారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు ప్రతిరోజు ఇచ్చే మేను సరిగా అమలు చేస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రధానోపాధ్యాయురాలుకు, వంట చేసే మహిళలకు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్, ప్రధానోపాధ్యాయురాలు కె విజయ, ఉపాధ్యాయులు, సిఆర్పి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బి ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.మండలంలోని ఆకేరు వాగు శివారులో గల రోళ్లకల్, నారాయణ పురం ,చెరువు ముందు తండాలలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక డంపులను ప్రొబేషనరి ఎస్సై కళ్యాణ్, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ మండలంలోని ఆకేరు శివారులో కల్లెడ ఆకేరువాగులో గాని లేదా వారి పట్టా భూములలో కానీ అక్రమంగా ఇసుక తరలిస్తే ఆ వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట రెవెన్యూ ఆర్ఐ మంద భారతి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఆలయ పునర్నిర్మాణం కోసం విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలోని దూడల మల్లికార్జునస్వామి ఆలయ అభివధి పునర్నిర్మాణంలో భాగంగా ఆలయ అభివద్ధి కమిటీకి శనివారం గ్రామానికి చెందిన కీ, శే కారింగుల ఎల్లయ్య-రామక్క జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు ఉప్పల స్వామి-పద్మ రూ.10,116 విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-సంగెం

మండలంలోని బిక్కోజీనాయక్‌తండా గ్రామ పంచాయతీలో సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి బోగ్ బండరో, మహా అన్నదానం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యమానికి ముఖ్య అతిధిగా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ... గిరిజనుల ఆరాధ్యదైవం సేవా లాల్ మహారాజ్ అని, వారి సేవలు మరవు లేనివి.. గిరిజన సామాజిక వర్గం అభివద్ధిలో వారి పాత్ర చాలా కీలకం అని, నిజాం సామ్రాజ్యాన్ని తన



ఆధ్యాత్మిక శక్తితో గడగడ లాడించి పేరీ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన క్రాంతి వీరుడు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. బంజారా ప్రజలు అత్యంత విశ్వాస పాత్రులని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గిరిజన జన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సపావట్ మహేందర్ నాయక్, సొసైటీ డైరెక్టర్ సపావట్ కిషన్ నాయక్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బాధవత్ నరసింహ నాయక్, గ్రామ పూజారి సపావతట్ వెంకటేశ్వర్లు నాయక్,గుగులోత్ లక్ష్మణ్ నాయక్, గుగులోత్ రమేష్ నాయక్ సపావట్ హనుము నాయక్,గుగులోతు కీమా నాయక్, బోడ సుధాకర్ నాయక్,బాధవత్ బిక్కు నాయక్, బానోత్ కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

వృక్షార్చన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్లబెల్లి

ఈ నెల 17న కేసీఆర్ జన్మదినం సందర్భంగా లక్ష మొక్కలు నాటే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు ఐ గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో పాల్గొని ప్రతి ఒక్కరు మూడు మొక్కలను నాటాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సూచించారు. శనివారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పోస్టర్‌ను ఆవిష్కరించారు.అనంతరం మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు



చేసిన సమావేశంలో మాట్లాడుతూగత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో హరితహారం కార్యక్రమం ద్వారా 8.5% గ్రీనరీ పెంచడం జరిగిందని అన్నారు. మొక్కలను పెంచడం ద్వారా వాతావరణాన్ని పెంపొందించుకోవడమే కాకుండా ఆరోగ్యపరంగా ఉపయోగం ఉందని, వర్షాలు సకాలంలో కురుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ సేనబోయిన రాజకుమార్, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్చంద్ర, నియోజకవర్గ యువ నాయకులు సుంకరి సంతోష్‌రెడ్డి, జమల్ హరితసేవ డివిజన్ కోఆర్డినేటర్ సదిరం వినయ్, భాస్కర్, పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్, మురళి నాయక్ మాజీ సర్పంచ్ లావుడియా తిరుపతి, గండు శ్రీధర్, పొగాకు బాలకృష్ణ, సుధీర్, నల్ల రవీందర్ పాల్గొన్నారు.

వ్యర్థాలు ఎఫ్ఎస్‌టీపీ ప్లాంట్లకు తరలించాలి

నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

నగరంలో ఇళ్లలో నుండి సేకరించే మానవ వ్యర్థాలను అమ్మవారిపేటలోని ఎఫ్ఎస్ టీఎ కేంద్రాలకు తరలించాలని బల్దియా మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం అమ్మవారిపేటలో 25 కెఎల్డీ పాత ఎఫ్ ఎస్ టీ పీ కేంద్రాలు తనిఖీ చేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్-2025 పోటీలో భాగంగా, స్వచ్ఛత విధానాలు అమలు పరుచాలని, రెండు కేంద్రాలు



నిరంతరంగా నడిపించాలని సాంకేతిక నిపుణులను ఆదేశించారు. సెప్టిక్ ట్యాంక్ క్లినర్లు, డ్రైవర్లు బయట మానవ వ్యర్థాలు డంప్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక కేంద్రం మోటార్స్ మరమ్మత్తులు తొందరగా పూర్తి చేయాలని కోరారు. స్మార్ట్ సిటీ పథకం ద్వారా చేపడుతున్న 150 కేఎల్‌డీ కొత్త కేంద్రం పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లో నూతన కేంద్రంలో మానవ వ్యర్థాలు శుద్ధీకరణ ప్రారంభించాలని సూచించారు. నగరాన్ని స్వచ్ఛనగరంగా తీర్చి దిద్దేందుకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. మానవ వ్యర్థాలను ఆధునిక పద్ధతిలో శుద్ధిపరిచేందుకు తగిన కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

అధికారులందరు సమన్వయంతో పనిచేస్తూ పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై కలె క్టరేట్ విసి సమావేశ మందిరంలో జిల్లా అధికా రుల సమన్వయ కమిటీ సమావేశాన్ని శనివారం కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పదో తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యా హ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని, పదో తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 49పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 9237మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు కలెక్టర్ తెలిపారు. వీరిలో 5107మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా 4130 మంది ప్రైవేటు విద్యార్థులు న్నారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్ట్మెంటల్ అధికారిని, 550 ఇన్విజిలేటర్లను ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించామని తెలిపారు. 17 రూట్ లను ఏర్పాటు చేసి రూట్ ఆఫీసర్లను నియమించామని



కలెక్టర్ తెలిపారు.స్ట్రాంగ్‌రూమ్, పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ ఎస్ ఎస్ సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీసులను ఆదేశించారు. పరీక్షల సమయంలో ఆయా కేంద్రాల పరిసరాల్లో జిరాక్సు షాపులు మూసివేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌వో కు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు సరైన సమయంలో పరీక్షాకేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులకు సూచిం చారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచినీరు, పారిశుధ్యం కల్పించాలని మునిసిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఎన్పీడీసిఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష ముగిసిన తరువాత జవాబు పత్రాలను నిర్దేశించిన స్పాట్ వాల్యుయేషన్ సెంటర్‌కు చేర్చేలా పోస్టల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పని చేస్తూ పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయ లక్ష్మి, డీఈఓ జ్ఞానేశ్వర్, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, టిజి ఆర్టీసీ డిపో మేనేజర్ మోహన్, బల్దియా అదనపు కమిషనర్ జోనా, పోలీస్ సీ ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి తోడ్పాటు

నవతెలంగాణ-నెక్కొండ

తమతోటి చదువుకున్న మిత్రుడు ఆర్థిక ఇబ్బందులతో మృతిచెందగా ఆ స్నేహితుడి కుటుంబానికి మేమున్నామంటూ అండగా నిలిచారు నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు. నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04లో పదవ తరగతి చదివిన విద్యార్థులు తోటి మిత్రుడు పోరండ్ల రాజు మృతిచెందగా స్నేహితులంతా కలిసి ఆర్థిక భరోసా కల్పించి అండగా



నిలిచారు. స్నేహితులంగా కలిసి మిత్రుడు రాజు కుమార్తె దీవెన పేరిట రూ.41 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి అండగా నిలిచారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను మృతిచెందిన మిత్రుని కుమార్తె, భార్యలకు శనివారం అందజేశారు. నెక్కొండ జిల్లా పరిషత్ పాఠశాలలో 2003-04లో చదివిన విద్యార్థులందరూ బ్యాచ్‌గా తయారై చనిపోయిన తోటి మిత్రులు మచ్చ రమేష్, మూడు కుమారస్వామి, బొంతి శ్రీనివాస్ కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రులు రాజేష్, హేమచందర్, అనిల్, సునిల్‌లు తెలిపారు. స్నేహమంటే చదువుకునే రోజుల్లోనే అయిపోయ్యేది కాదని, జీవితాంతం మిత్రుడికి కష్ట, సుఖాల్లో అండగా నిలుస్తామంటూ ఆ బ్యాచ్ స్నేహితులు నిరూపిస్తున్నారు.

'విద్యోదయ'లో స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలో విద్యోదయ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలు భోధించడంతోపాటు పాఠశాల నిర్వాహణ కార్యక్రమాలు చేపట్టారు. డిఈఓగా జనైద్, డిప్యూటీ ఈఓగా వాసవి, ఎంఈఓగా కొమాండ్ల ధరణిరెడ్డి, ప్రిన్సిపల్‌గా యండి. సమీన్ వ్యవహరించగా ఎమ్మెల్యేగా నాగరాజు, ఎంపీగా



వివేక్ పాత్రల్లో వ్యవహరించారు. స్వయం పాలనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అజయ్, సుశాంత్, కృష్ణప్రసన్నలు ఉత్తమ కనబర్చినట్లు కరస్పాండెంట్ నాగార్జున్‌రెడ్డి తెలిపారు. స్వయం పాలనలో స్వయంగా విద్యారులు తోటి విద్యార్థులకు పాఠాలు భోధించి తమ అనుభూతులను వ్యక్తపరిచారు. అనంతరం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ అనుభూతులను వ్యక్తపరడంతోపాటు స్వయం పాలనతో స్వీయ క్రమశిక్షణ అలవడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పారిజాతం, ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ షరీఫ్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు చేయడం అనైతికం

నవతెలంగాణ-రాయపర్తి

అసమర్థ పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేయడం అనైతికం అని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో గత రెండు రోజుల క్రితం జరిగిన దుర్గమ్మ పండుగ ఉత్సవాల్లో జరిగిన తోపులాటలో నలుగురు బిఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయగా శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి స్థానిక పోలీస్ స్టేషన్ కార్యకర్తలతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన చేయవలసిన నాయకులు అరెస్టుల పాలన చేయడం సరికాదన్నారు. నియంత పాలనకు నిదర్శనంగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, మండల ఇంచార్జి పల్లా సుందర్ రామ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహానాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదివాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ఫలితాలు పొందాలని, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తహసీల్దార్ ముప్పు కృష్ణ సూచించారు. మండ



లంలోని మేడపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ హాజరై మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలలో జరిగే ప్రత్యేక తరగతులకు సకాలంలో హాజరుకావాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే ఆహారంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతగిరి, కృష్ణమూర్తి, రవీందర్, సిఆర్పి రాజేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
ఆదివారం | ఫిబ్రవరి 16, 2025 | www.navatelangana.com

విద్య, వసతుల పట్ల నిర్లక్ష్యంవద్దు : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-ఆత్మకూరు

విద్యార్థుల విద్య, వసతుల పట్ల నిర్లక్ష్యంవహిస్తే సహించేది లేదని జిల్లా అదనపు కలెక్టర్ వెంక టొరెడ్డి హెచ్చరించారు. శనివారం మండలంలోని పెద్దాపూర్ మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల (బాలికలు) గురుకులాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్టల్ పరిసరాలు, వంట గదితోపాటు విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థినీలతో ముఖాముఖి సంభాషించారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో ఏకాగ్రతతో చదివి మంచిర్యాంకులు సాధించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించడంలో జాగ్రత్తలు పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

రానున్న పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో పరకాల ఆర్డీవో నారాయణ, తహసిల్దార్ జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ కాపర్‌వైరు చోరీ

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని బండతండా గ్రామశివారులో శనివారం ట్రాన్స్‌ఫార్మర్ లో కాపర్‌వైర్ చోరీకి గురైనట్లు విద్యుత్ శాఖ ఏఈ, అధికారులు ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు బండతండా (మాటుతండా)లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కవర్ తొలగించి రూ.5వేల కాపర్ వైర్, కాయల్స్ చోరీ చేసినట్లు తెలిపారు. అధికారుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-పరకాల

విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, అలాగే సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరకాల ఎస్‌ఐ శివకృష్ణ అవగాహన కల్పించారు. శనివారం పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపల్ యుగంధర్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌ఐ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరిగే విధానం, నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పిండి యుగంధర్, ఉపాధ్యాయులు ఇళయరాజా, కుమారస్వామి, నాగరాజు, సంతోష్, సుమన్, గీత, రవళిక,పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-నయీంనగర్

సేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కేఎల్ఎన్‌రెడ్డి కాలనీలోని ఎస్‌పిబి, ఫ్యాషన్ సహకారంతో శనివారం సంస్థ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్, సంస్థ ప్రధాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్ రక్తదానశిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబేదారి సీఐ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బోడ డిన్నా, ఎంజీఎం ఆర్ఎంవో డాక్టర్ శశికుమార్‌లు రక్తదానం చేసిన 28 మంది యువకులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.భార్గవ్, గండి ఆనందం, దూలం సందీప్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, స్టాఫ్ నర్స్ సుజాత, శ్రీధర్, మహేష్, భవిత తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి రీ సర్వేను స్వాగతిస్తున్నాం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ పార్టీ ఇంటింటి సర్వే మళ్ళీ నిర్వహించడాన్ని స్వాగతిస్తున్నామని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి సర్వే కాకుండా ప్రతి ఇంటికి వెళ్లి మళ్లీ సర్వే నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమసంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పులి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌కామారెడ్డి డిక్లరేషన్లు ప్రకటించినట్లుగా బీసీలకు విద్యా ,ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలకి క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలన్నార. ఈ సమావేశంలో సంఘ: జిల్లా ఉపాధ్యక్షులు సనత్ చారి, వరంగల్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం, వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ యాదవ్, ఏరుకొండ శ్రీనాథ్ ,అనిల్ సోల్తి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు సొసైటీ చైర్మన్ కృతజ్ఞతలు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

సహకార సంఘాల పదవీ బాధ్యతలు పొడిగించినందుకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎల్కతుర్తి విశాల సహకార సంఘం సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో, పాలకవర్గం కతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట సహకార సంఘం ఉపాధ్యక్షులు మునిగడప శేషు, డైరెక్టర్లురాజిరెడ్డి, సమ్మన్న,మహేందర్,సూరన్న, కృష్ణమూర్తి, శ్రీనివాస్, పోషన్న, వెంకట్రావు, సంధ్య, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

పులిగిల్ల ప్రభుత్వ పాఠశాలలో బాలసభ

నవతెలంగాణ-నడికూడ

పులిగిల్ల గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో బాలసభ కార్యక్రమం పిల్లల ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ మేధస్సుకు పదునుపెట్టి సృజనాత్మకతతో అనేక కార్యక్రమాలు నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పి.సంపత్ రెడ్డి, ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్,ఉమ,పద్మకవిత, ప్రదీప్, రాజేష్, ఆదిలక్ష్మి, నిరోష ఉపాధ్యాయులతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ పబ్బ సరిత, అంగన్వాడి టీచర్లు రాజేశ్వరి, సూరమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ వేలేరు పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆధారం ఫౌండేషన్ హైదరాబాద్ వారి సౌజన్యంతో యు.కృష్ణ తనజన్మదినాన్ని పురస్కరించుకొని పరీక్ష సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో ఆధారం ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, పిడి సునిల్ కుమార్, సిఆర్పి మొగిలిచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

సత్యసాయికాలనీ అధ్యక్షుడిగా టీఆర్‌కె.రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో 55వ డివిజన్ భీమారం సత్య సాయి కాలనీ అధ్యక్షుడిగా తుమ్మ రామకృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పి.శ్రీధర్, గౌరవ అధ్యక్షులుగా ఏ. రాఘవరాజు, ఉపాధ్యక్షులుగా సాంబయ్య, నవీన్, కోశా ధికారిగా బి.మొగిలి తదితరులు ఎన్నికైనట్లు కాల నీ అభివృద్ధి కమిటీ తెలిపారు. ఈ సంద ర్భంగా టిఆర్ కె.రెడ్డి మాట్లాడుతూ ఎన్నికకు సహ కరించిన కాలనీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్స్‌లో శివాని హైస్కూల్ విజయ దుందుభి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ భీమారంలోని శివాని హై స్కూల్ విద్యార్థులు ప్రతిష్టాత్మక ఎస్ఆర్ఎఫ్ సైన్స్ ఒలంపియాడ్‌లో రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకు, 5వ ర్యాంకు, జిల్లాస్థాయి ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించారని శివాని హై స్కూల్ కరస్పాండెంట్ తాళ్ళపెల్లి స్వామి తెలిపారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న శాస్త్ర విజ్ఞాన నైపుణ్యాలను, సజనాత్మకత శక్తిని వెలికితీయుటకు ఇటువంటి పోటి పరీక్షలు దోహదపడుతాయని వివరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మన పాఠశాల విద్యార్థులను ముందు వరుసలో నిలుపుటకు ఇచ్చినశిక్షణకు నిదర్శనంగా ప్రస్తుత ఫలితాలు నిలుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ తాళ్ళపెల్లి స్వామి, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం విజయంసాధించిన విద్యార్థులను అభినందించారు.

కపట ప్రేమతోకాలయాపన చేస్తున్న పార్టీలు

విశ్రాంత ప్రొఫెసర్ వెంకటనారాయణ



నవతెలంగాణ-ధర్మసాగర్

కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు బీసీలపై కపట ప్రేమ చూపిస్తూ కాలయాపన చేస్తున్నాయని విశ్రాంత ప్రొఫెసర్, తెలంగాణ ఉద్యమకారుడు ప్రముఖ సామాజిక వేత్త కూరపాటి వెంకటనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 2023 శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ జాతీయ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ కామారెడ్డిలో ప్రకటించిన బిసి మేనిఫెస్టోను కామారెడ్డి డిక్లరేషన్ హామీలన్నీ అమలు పరచాలని, గత 75 సంవత్సరాల నుంచి దేశ జనాభాలో 50 శాతం వరకు ఉన్న బీసీ ప్రజలు అభివద్ధికి నోచుకోలేదని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లతో పాటు, సివిల్ కాంట్రాక్టులలో 42 శాతం కేటాయింపు చేస్తామని చెప్పే అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు ఇతర కులాలకు ప్రత్యేక పథకాలు ప్రకటించినందని, ప్రభుత్వం ఏర్పడి రెండవ సంవత్సరం గడుస్తున్నందున ఈ సంవత్సరం బడ్జెట్లో తగినంత నిధులు కేటాయించి సబ్ ప్లాన్ ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచాలన్నారు.

రాంపూర్ పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.చుక్కయ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాంపూర్ పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.చుక్కయ్య అన్నారు. సీపీఐ(ఎం) కాజీపేట బృందం రాంపూర్ పారిశ్రామిక ప్రాంతాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా చుక్కయ్య మాట్లాడుతూ హనుమకొం డ జిల్లాలో ఏకైక పారిశ్రామిక ప్రాంతమైన రాంపూర్ ఇండస్ట్రీస్ కారిడార్‌ను అభివృద్ధి చేసి యువప్రభుత్వాలు సరైన విధంగా వసతులు కల్పించకపోవడం మూలంగా ఇప్పటికే బాయిల్డ్ రైస్ మిల్లులు మూతపడ్డయని చాలాపరిశ్రమలు ఇక్కడి నుండి తరలిపోతున్నాయన్నారు. 150కుపైగా ఉండే గ్రానైట్ కంపెనీలు నేడు సగానికి తక్కువగానే పని చేస్తున్నాయని గ్రానైట్ పరిశ్రమలకు ప్రభుత్వం రాయితీలు కల్పించి, పన్నులుఎత్తివేసి ఉత్పత్తి అయిన సరుకును ప్రభుత్వం గిట్టు బాటు ధర కల్పించి వారిని ఆదుకోవాలన్నారు. కాటన్,రైస్,రెడీమేడ్ వస్త్ర పరిశ్రమ, వ్యవసాయ పరికరాలు, ఇంటి రేకులు, అగ్రి సీడ్స్ వంటి పరిశ్రమలను అనేక కష్టాల్లో ఇక్కడ నడిపిస్తున్నారని అవి కూడా మూతపడేందుకు సిద్ధంగా ఉన్నాయని, రాంపూర్‌ఏరియాలోని పరిశ్రమలన్నింటినీ ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. పారిశ్రామిక ప్రాంతాన్ని అభివద్ధి చేసే విధంగా రాంపూర్ పారిశ్రామిక వాడల సమస్యలను ప్రభుత్వం దృష్టికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, కారు ఉపేందర్, ఉప్పనపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ములుగు రోడ్డు లోని టీజీ ట్రాన్స్‌కో సిఈ జోనల్ కార్యాలయ ప్రాంగణంలో టీజీ ట్రాన్స్‌కో ఎస్టీ అసోసియేషన్ వరంగల్ జోన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సద్గురు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టీజీ ట్రాన్స్కో ఎస్టి అసోసియేషన్ వరంగల్‌జోన్‌అధ్యక్షుడు వాంకుడోత్.రాజానాయక్ మాట్లాడుతూ బంజారాల్లో సామాజిక,సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, దేశభక్తిని నింపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహరాజ్ అని అన్నారు.వీరుడిగా, సంఘ సంస్కర్తగా, దార్శనికుడిగా, వైతాళికుడిగా ప్రజల హదయాల్లో సజీవంగా నిలిచిపోయిన సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టి అసోసియేషన్ ఎన్పీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ అజ్మీర శ్రీరామ్‌నాయక్, సీఈ 400 కేవీ.పుల్లయ్య, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మోహన్, బోజ్యా, రవికుమార్, తిరుపతి, ప్రసాద్,చంద్రకళ, గిరిజన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో...

బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు దూలం వెంకన్న, పానుగంటి శ్రీధర్, సౌరం రఘు, చారి, మహేష్, రఘు, వెంకన్న, దేవేందర్, ప్రణయ్, విష్ణు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని కాట్రపల్లి గంగిరేణిగూడెం సూర్యనాయక్ తండా గ్రామాల్లో కాకతీయ యూనివర్సిటీలో సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకలను హ్యూమన్ రైట్స్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ సేవాలాల్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, తిరుపతి వెంకట్, కిరణ్ ప్రశాంత్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకోవాలి

- టీసీఆర్‌పీఏ రాష్ట్ర బాధ్యులు మొగిలిచెర్ల శ్రీనివాస్
- విధి నిర్వహణలో మృతిచెందిన సీఆర్‌పిలకు ఘన నివాళి



నవతెలంగాణ-వేలేరు

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్న సమగ్రశిక్ష ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకోవాలని టీసీఆర్‌పీఏ రాష్ట్ర బాధ్యులు మొగిలిచెర్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా చెగుంట మండలంలో పనిచేస్తున్న పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్షలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్లుగా పనిచేస్తున్న రమేష్ నాయక్, ఎర్రం శ్రీనివాస్ విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదంలో మరణించిన కారణంగా ఎంఆర్‌సీ వేలేరులో సిఆర్పీలు, ఉపాధ్యాయులు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మొగిలిచెర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మెదక్ జిల్లా చెగుంట మండలంలో పనిచేస్తున్న సిఆర్పీలుస్కూల్ కాంప్లెక్స్ మక్కరాజ్‌పేట్ నుండి నుండి చేగుంట ఎంఆర్‌సీకి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం విచాకరమన్నారు.

14 ఏళ్లసేవలందించి ప్రమాదవశాత్తు మరణిస్తే కనికరం లేని ప్రభుత్వాలు కనీసం అంత్యక్రియల ఖర్చులు కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. గతంలో పలుమార్లు మొరపెట్టుకున్నా ప్రభుత్వానికి కనికరం లేదన్నారు. పక్క రాష్ట్రంలో ప్రమాదవశాత్తు మృతిచెందిదే రూ.5లక్షలు, సాధారణ మరణంఅయితే రూ.2 లక్షలు, దహనసంస్కారాల ఖర్చులకు రూ.25వేలు అందిస్తున్నారన్నారు. మృతిచెందిన కాంట్రాక్టు ఉద్యోగులను ఆదుకోవాలి అనే సోయి కూడా ప్రభుత్వా నికి లేకపోవడం దురదృష్టకరం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు సిఆర్పీలకు ఉద్యోగ బద్రత కల్పించి, మరణించిన కుటుంబంలో ఒకరికిఉద్యోగం ఇచ్చి సిఆర్పీ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మొగిలిచర్ల చంద్రమౌళి, జెడ్పిహెచ్ఎస్ వేలేరు కాంప్లెక్స్ హెచ్‌ఎం జి రాజన్న, పిఆర్టియు టిఎస్ వేలేరు మండల అధ్యక్షులు రోడ్ల భాను ప్రసాద్‌రెడ్డి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సిహెచ్.రాజ్ కుమార్, ఉపాధ్యాయులుఎస్.వీరయ్య, దయాకర్, ఎండి.సత్తార్, పిడి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదా-2025 దేశ సమైక్య స్ఫూర్తికి పూర్తివిరుద్ధమని, ఇది భారత రాజ్యాంగం వివిధ రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయడమేనని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పథ్వి అన్నారు. శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి గేటు ముందు ఇటీ వల యూజీసీ తీసుకువచ్చిన నూతన ముసాయిదా-2025 పత్రాలు దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంపాటి పథ్వి మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం విశ్వవిద్యాలయాల మనుగడను నిర్వీర్యం చేసి, వాటి స్వయం ప్రతిపత్తిని ప్రశ్నార్థకంగా మార్చే కుట్రపూరిత విధానాలు అనుసరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న విశ్వవిద్యాలయాల్లో నాణ్యత ప్రమాణాలకు, పరిశోధనల అభివద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, రాష్ట్ర నాయకులు కావ్య, పి.అనూష, కెయు కన్వీనర్ బాలు, నాయకులు గణేష్, వంశీ, వినయ్, యాదగిరి, హరికష్ణ, సాయి, శ్రీజ, సాధన, రాజశేఖర్, పథ్విరాజ్, చారి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయపోరాటంతో నేటికీ నెరవేరిన మా జీవిత కల

నవతెలంగాణ-సుబేదారి

గత 17 ఏళ్లుగా న్యాయ పోరాటం చేస్తున్న 2008 డీఎస్సీ అభ్యర్థులు శని వారం డీఈఓ కార్యాలయంలో నియామకపు ఉత్తర్వులను అందుకున్నారు. నేటితో మా జీవిత కల నెరవేరిందని హనుమకొండ జిల్లా 2008 డీయస్సీ అభ్యర్థులు ఆ నందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'నవతెలంగాణ' కు వివరాలు తెలిపారు.

చాలా సంతోషంగా ఉంది : రాచకొండ మదనచారి, ఎస్‌జీటీ



2008 నుంచి 17 సంవత్సరాల నుండి వేచి చూసిన మా కల నెరవేరింది చాలా సంతోషంగా ఉంది. రెగ్యులర్ చేయాలని కోరుతున్నాము. రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నాము.

న్యాయం గెలిచింది : కొండ్రెడ్డి విజయం, ఎస్‌జీటీ



2008లో నోటిఫికేషన్ నిబం ధనలు మార్చి 17 సంవత్సరాల మా ఉద్యోగ జీవితం నష్టపోయాం. అయినప్పటికీ నేడు న్యాయం జరిగింది.

రెగ్యులర్ చేసి పే స్కేల్‌తో తీసుకోవాలి : తంగళ్ళపల్లి జయప్రకాష్, ఎస్‌జీటి

రెగ్యులర్ చేసి పే స్కేల్ తో తీసుకోవాలి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 189 మంది అభ్యర్థుల జీవితాల్లో సంతోషం నిండింది. హనుమకొండ జిల్లాల్లో 18 మంది ఎంపికయ్యారు. కాంట్రాక్టు బేసిక్‌లో తీసుకున్నారు. చాలామంది 40 ఏళ్లుదాటి ఉన్నారు. కావున తక్షణమే రెగ్యులర్ చేస్తే మా జీవితాలు బాగుపడతాయని కోరుకుంటున్నాము.17 సంవత్సరాల నిరీక్షణ ఫలించింది సీఎం రేవంత్ రెడ్డి హామీ నెరవేర్చిన సందర్భంగా వారికి ధన్యవాదాలు.

మెరుగైన విద్యనందించేందుకు దోహదం : వాసంతి, జిల్లా విద్యాశాఖ అధికారి



విద్యార్థులకు మరింత మెరుగైన విద్య ను అందించేందుకు ఉపయోగ పడుతుంది. ఇంత కాలం పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలు ఇప్పుడు క్లియర్ కావడం ఆనందంగా ఉంది.

ఉర్సు ఉత్సవాల్లో ఎమ్మెల్యే కడియం



నవతెలంగాణ-ధర్మసాగర్

మండలంలోని రాయగూడెం లోని దర్గా హజ్రత్ ఖాదర్ షా బాపు సైలనీ హర్మనీ ఉర్సు ఉత్సవాలకు శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు మత సామరస్యతకు ప్రతీక అన్నారు. దర్గా అభివృద్ధికి నా వంతు పూర్తి సహాయ సహకారాలుంటాయని దర్గా నిర్వాహకులకు హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు,ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ, ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మండలంలోని మడికొండ సత్య సాయి కాన్వెన్షన్‌లో శనివారం జరిగిన స్టేషన్ ఘనపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపోలు శివచరణ్‌రెడ్డి వివాహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వినయ రాణి దంపతులు, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నజీర్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

చేతులు నరికిన దుండగులను శిక్షించాలి

నవతెలంగాణ-నయీంనగర్

తమిళనాడు రాష్ట్రంలోని శివగంగ జిల్లా మానామధురైకి చెందిన దళిత విద్యార్థి అయ్య స్వామి చేతులు నరికిన దుండగులకు కఠినమైన శిక్షలు వేయాలని డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, ,గోర్ సభ జాతీయ నాయకులు జైసింగ్ రాథోడ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దళిత విద్యార్థి చేతులు నరకడాన్ని ఖండిస్తూ శనివారం డీబీఎఫ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ సర్కిల్‌లో నిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు బొ ర సంపూర్ణ, కొమ్ముల కరుణాకర్, ఉదయ్‌సింగ్, రాజు, వెంకటరత్నం, నరేష్, కృష్ణ, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

80 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

నవతెలంగాణ-నడికూడ

జనాభాకు అనుగుణంగా ఎస్సీ,ఎస్టీ,బీసీలకు 80 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డీఎస్‌పీ మండల ప్రధాన కార్యదర్శి బుస్స తిరుపతి అన్నారు.

రాజమ్మ భౌతికకాయానికి జంగా నివాళి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నగరంలోని 47వ డివిజన్ బోడగుట్ట కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తిరెడ్డి తల్లి రాజమ్మ మరణించగా శనివారం మృతదేహానికి ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శించిన వారిలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, నాయకులు సందెల విజయ్ కుమార్, గంగుల శ్రీనివాస్‌రెడ్డి, ఇమ్మడి బాబు, గంగుల రాజిరెడ్డి, చిన్న సురేందర్, శివాజీ, దొంగల కుమార్, రవి, సాయి, మహేందర్ తదితరులు ఉన్నారు.

రీ సర్వేలో కులాన్ని స్పష్టంగా నమోదు చేయించాలి

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 16 నుంచి చేపడుతున్న కులగణన రీ సర్వేలో పద్మశాలీ కులస్తులు అందరు పద్మశాలి కులాన్ని ఎన్యుమరేటర్లతో స్పష్టంగ నమోదు చేయించుకోవాలని తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరి మెంబర్ బాసాని చంద్రప్రకాష్ శనివారం పిలుపునిచ్చారు. పద్మశాలి కులస్తులందరు కాలం 7లో నేతకాని, శాల అని రాయించకుండా పద్మశాలి అని నమోదు చేయించాలన్నారు.

బాధితునికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన కోగిల అరవింద్ ఇటీవల రైలు పట్టాలపై పడి తన రెండు కాళ్లు, ఒక చేయి కోల్పోవడంతో వరంగల్‌లోని గార్డియన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అరవింద్ కుటుంబ సభ్యుల వద్ద కనీసం ఆసుపత్రిలో బెడ్ చార్జీలు చెల్లించే పరిస్థితి లేకపోవడంతో స్పందించిన పెద్దకోడెపాకకు చెందిన సామాజిక సేవకుడు అమ్మ అశోక్ దాతల సహకారంతో రూ.40వేలు సేకరించి శనివారం తల్లిదండ్రులు సుజాత కంకర్లకు కోగిలశరత్, గట్టు నవీన్, రత్నాకర్ లతో కలిసి అందజేశారు.

అంగన్‌వాడీ కేంద్రంలో వ్యాక్సినేషన్

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని అంగన్‌వాడి సెంటర్లలో చిన్నారులకు విలేజ్ హెల్త్ న్యూట్రీషన్ డే సందర్భంగ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది వ్యాక్సినేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం శ్రావణి, అంగన్వాడి టీచర్ శ్వేత, ఆశా వర్కర్లు, బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

తప్పుడు ఫిర్యాదులు చేస్తే సహించం

నవతెలంగాణ-సుబేదారి

తప్పుడు ఫిర్యాదులు చేస్తే ఊరుకోం, మహిళా ఉద్యోగినుల జోలికి వస్తే సహించం అని టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కార్యాలయంలో తమ పని తాము చేసుకుంటున్న మహిళా ఉద్యోగినిపై అనుచిత ప్రవర్తన అంటూ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల పేరు మీద జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులు ఆందోళనకు గురి అవుతున్నారన్నారు. తప్పుడు ఫిర్యాదులు చేసేవారు ఎంతటి వారైనా సరే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

బాధితుడికి చరవాణి అప్పగింత

నవతెలంగాణ-ఆత్మకూరు

బాధితుడు పోగొట్టుకున్న చరవాణిని ఆత్మకూరు పోలీసులు చాలా తక్కువ సమయంలో ట్రేస్‌చేసి బాధితున్ని సెల్‌ఫోన్ అప్పగించారు. సిఐ ఆర్. సంతోష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్మకూరు మండలానికి చెందిన కొమ్మి ప్రేమ్‌సాయి ఒప్పో కంపెనీకి చెందిన రూ.38 వేల విలువగల సెల్ ఫోన్‌ను శనివారం పోవడంతో బాధితుడు వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్థానిక పోలీసులు సిపిఓ కార్యాలయానికి సంప్రదించి ఫోన్ లొకేషన్‌ను ట్రేస్‌చేసి 15 నిమిషాల లోపు ఫోన్‌ను గుర్తించి బాధితుడికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి మేనేజ్‌మెంట్ ఫెస్టివల్ క్యూరా 2025 ప్రారంభం

నవతెలంగాణ-ఎన్‌జీవోస్ కాలనీ

వరంగల్ ఎన్ఐటీలో మేనేజ్‌మెంట్ స్టడీస్ విభా గం ఆధ్వర్యంలో 14వ జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ ఫెస్టివల్ క్యూరా 2025 శనివారం రామన్ హాల్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి కర్నాటి, ఇంచార్జ్ డైరెక్టర్ ఫ్యాకల్టీ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్. ఎ. వేణు వినోద్, మేనేజ్మెంట్ స్టడీస్ విభాగాధిపతి ప్రొఫెసర్. జి. సునీత, ఫ్యాకల్టీ అడ్వైజర్ ప్రొఫెసర్. మొహమ్మద్ షఫీ, క్యూరా అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం క్యూరా స్టూడెంట్ కోఆర్డినేటర్ శర్మిల్ మాట్లాడుతూ ఈ ఫెస్టివల్‌లో రెండు రోజుల పాటు ఏడు పోటీ కార్యక్రమాలు జరుగుతాయని, దేశవ్యాప్తంగా 120మంది బిజినెస్ స్కూల్ విద్యార్థులు పాల్గొంటున్నారని తెలియజేశారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలం లోని ఇస్సిపేట గ్రామంలో శనివారం జరిగింది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం ఇస్సిపేట గ్రామానికి చెందిన పండుగ కొమురయ్య (65) కుటుంబ ఖర్చులు, వ్యవసాయ భూమిలో వేసిన పంట కోసం అప్పులు తెచ్చినాడు.అట్టి అప్పులు ఎలా తీర్చాలని గత కొంతకాలంగా బాధపడుతుండేవాడు.ఈ నెల15 న (శనివారం) తన వ్యవసాయ భూమిలో వేసిన మిర్చి తోట వద్దకు వెళ్లి పు రుగుల మందు తాగగా గమనించి చికిత్స నిమిత్తం పరకాల ప్రయివేటు హాస్పి టల్‌కు తరలించారు. అప్పటికే కొమురయ్య మృతిచెందాడు. మృతుడి భార్య పండుగ లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సింగరేణి సీఎండీకి సీఐటీయూ వినతి



నవతెలంగాణ -కోల్ బెల్ట్

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య ఆధ్వర్యంలో సింగరేణి సీఎండీ బలరాంనాయక్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ... సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల 18 రోజుల సమ్మె సందర్భంగా ఒప్పందంలోని అంశాలను అమలులో రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం విడనాడి, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారి సంవత్సరం గడిచిందని కనీస వేతనాల జీవోలను రీవైజ్ చేయాలని, జీవో-22 ప్రకారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరారు. కాంట్రాక్టు కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులు, సీఎం పీఎఫ్ పాసు బుక్కులను అప్డేట్ చేసి అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు) నాయకులు మడికొండ స్వామి, ఆనంద్, పైడి రమేష్, సరళ, రమ, బిక్షపతి, బాబు, సారయ్య, ఆదిరెడ్డి, శంకర్, సంపత్, తిరుపతి, మొగిలి, శ్రీనివాస్, భాస్కర్, నాగరాజు

మహిళా సంఘాలకు... కొత్త సారథులు !



ఎన్నికల నిర్వహణకు అధికారుల కసరత్తు
- ఇప్పటికే ఏపీఎం, సీసీలు, ఇతర సిబ్బందికి శిక్షణ
- మార్చిలో జిల్లా సమాఖ్య ఎన్నికలు పూర్తిచేసేలా ప్రణాళిక
- ఆర్థిక పరిపుష్టి సాధించడంలో రాణిస్తున్న మహిళలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మహిళా స్వయం సహాయక సంఘాలకు కొత్త సారథులను ఎన్నుకోవడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. సంఘం సభ్యుల నుంచి గ్రామ, మండల, జిల్లా సమాఖ్య లకు అధ్యక్ష ఉపాధ్యక్షులను ఎన్నుకునే ప్రక్రియను జిల్లా గ్రామీణాభివ ద్ధి శాఖ అధికారులు చేపట్టనున్నారు. ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే మండల ఏపీఎం, సీసీలు, ఇతర సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.వీరు గ్రామస్థాయిలో కొత్త సారథుల ఎన్నికపై సంఘాల సభ్యులకు అవగాహన కల్పిస్తున్నారు. మార్చి నెలాఖరులోపు ప్రక్రియ పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు.

మల్హర్‌రావు మండల పరిధిలో మొత్తం గ్రామైఖ్య సఘాలు 27 ఉన్నాయి. స్వయం సహాయక సఘాలు 684 ఉండగా మొత్తం 7,540మంది సభ్యులు ఉన్నారు. సంఘాలు లక్షల రూపాయాల్లో లావాదేవీలు జరిపిస్తున్నాయి. స్వయం సహాయక సంఘాల్లో కనీసం 10 మంది నుంచి 15 మంది వరకు సభ్యులుంటారు. కాగా, సభ్యుల్లో కొత్త వారికి అవకాశం కల్పించనున్నారు. ఆసక్తి ఉన్న మహిళలకు సమావేశం నిర్వహించి ఏకగ్రీవం, చేతులు పైకెత్తి ఎన్నుకోవడం, చీటీలు రాసి సభ్యురాలు ఎన్నికకు మద్దతు తెలపడం వంటి మూడు పద్ధతుల్లో ఏదైనా ఒక విధానం ద్వారా ఎన్నుకోవాల్సి ఉంటుంది. సంఘాల ద్వారా ఎన్నికైన అధ్యక్షులు గ్రామ సంఘం అధ్యక్షురాలి (గ్రామ సమాఖ్య అధ్యకురాలు)ని గ్రామ సమాఖ్య అధ్యక్షుల నుంచి మండల సమాఖ్య అధ్యకురాలును ఎన్నుకొంటారు. మండల అధ్యకురాళ్ళు అందరూ కలిసి జిల్లా అధ్యక్షురాలును ఎన్నుకొంటారు. మండలస్థాయి ఎన్నికల ప్రక్రియను ఈ నెల ఆఖరు వరకు పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. మార్చిలో జిల్లా సమాఖ్య ఎన్నికలు పూర్తి చేయనున్నట్టు అధికారులు చెబుతున్నారు.

పాత నాయకత్వాల మార్పు

సెర్ప్ కొత్త బైలా ప్రకారం గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు స్వయం సహాయక సంఘాలకు కొత్త నాయకత్వం ఎన్నికునే ప్రక్రియ కొనసాగుతుంది. మార్చినెల నాటికి మండలంలో అన్ని సంఘాలకు కొత్త నాయకత్వం ఎంపిక పూర్తి అవుతుంది. మార్చిలో జిల్లా మహిళా సమాఖ్యకు కొత్త నాయకత్వం ఏర్పడుతుంది.

- కమల, ఏపీఎం

మార్పు సహజమే

ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నాయకత్వ మార్పు జరగడం సహజమే. నాయకత్వం మార్పు జరిగేతేనే అందరికీ అవకాశం వస్తుంది. కొత్త బైలా ప్రకారం నాయకత్వాన్ని మార్పు చేయాల్సి ఉంటుంది.

-మీనా, మండల సమాఖ్య అధ్యక్షురాలు

మేడారం మినీ జాతర విజయవంతం





నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండలం మేడారం మినీ జాతర (మండలమెలిగే) శని వారం ముగిసింది. తెలంగాణలో వి విధ ప్రాంతాల నుంచి కాకుండా వివి ధ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో తరలొచ్చి వనదేవతలను సందర్శిం చుకుని మొక్కులు చెల్లించుకున్నారని నాలుగు రోజుల జాతరను సుమారు 8లక్షలకు పైగా భక్తులు సందర్శించినట్టు ఈవో రాజేంద్రం తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించామన్నారు. సమ్మక్క పుట్టిల్లు బయ్యక్క పేటలో కూడా జాతర ముగిసింది.తలపతులు, వడ్డెలు సమ్మక్కను వన ప్రవేశం చేయించారు.

నిరంతర విద్యుత్ వెలుగులు

- ఎన్పీడీసీఎల్ ఎస్సీ మల్సూర్ నాయక్



నవతెలంగాణ -తాడ్వాయి

ఆసియా ఖండంలో అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతరైన మినీ మేడారం జాతరలో ఇష్టమైన ఏర్పాట్లతో నాలుగు రోజులు నిరంతర నాణ్యమైన విద్యుత్ వెలుగులు విరజిమ్మాయని, విద్యుత్‌శాఖ ఎన్పీడీసీఎల్ ఎస్సీ మల్సూర్ నాయక్ అన్నారు. శనివారం తోటి విద్యుత్‌శాఖ అధికారులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వ హించారు. భూపాలపల్లి, ములుగు జిల్లాల ఎన్పీడీసీ ఎల్, ఎస్సీ మన్సూర్ నాయక్ మాట్లాడుతూ తాడ్వా యి మండలం మేడారం మినీ జాతరలో నిరంతర విద్యుత్ విజయవంతానికి సీఎండి వరుణ్ రెడ్డి, కలెక్టర్ దివాకర టీఎస్, సీఈ రాజు చౌహాన్ పర్యవేక్షణలో విజయవంతంగా మెరుగైన విద్యుత్తు అందించడం జరిగిందన్నారు. పస్రా నుండి 132 కెవి సబ్ స్టేషన్ నుంచి మెయిన్ సోర్స్ తీసుకున్నామ న్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా మెయింటెనెన్స్‌గా కమలాపూర్, ఏటూరు నాగారం, తాడ్వాయి, మేడా రం, ములుగు, గోవిందరావుపేట, పర్సనల్ మేడారం సోర్స్ తీసుకున్నామన్నారు. జనరల్ 16 ఉండగా, 11 కొత్త ట్రాన్సార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. 90 మంది విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది 24 గం టలు రాత్రి పగలు లేకుండా నిరంతరం శ్రమించి ఎ లాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ వె లుగులు అందించామన్నారు. ఇంకా అదనంగా 3. 15 పవర్ ట్రాన్సార్మర్ సమ్మక్క గద్దెల ప్రాంగ ణంలోని సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేశామన్నారు. ఇలా మినీ మేడారం జాతరలో నాలుగు రోజుల పాటు ఒక సెకండ్ కూడా విద్యుత్ అంతరాయం లేకుండా నా ణ్యమైన విద్యుత్తును అందించి, మినీ జాతరను విజ యవంతం చేసిన విద్యుత్‌శాఖ, అధికారులకు, సిబ్బందికి ఎస్సీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో డీఈలు పులుసం నాగేశ్వరరావు, సదానం దం, ఏడిఈలు స్వామి రెడ్డి, వేణుగోపాల్, ప్రశాంత్ రెడ్డి, జిల్లాలోని ఎంన్పీడీసీఎల్ తాడ్వాయి ఇన్చార్జి ఏఈ డి రమేష్, జిల్లాలోని ఏఈలు, సబ్ ఇంజనీర్లు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎమ్మెల్యే జీ ఎస్సార్



నవతెలంగాణ-చిట్యాల

ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త పాటుపడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండలంలోని జూకల్ గ్రామ సమీపంలోని బీఎస్సార్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ యూని యన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మండలం లోని నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమన్నారు. ఎన్ని కల ముందు ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన పూర్తి చేసిందన్నారు. దీంతో పాటు ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేసిన నిర్ణయాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలి అన్నారు. ప్రతి పక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని కాం గ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. గత పదేళ్ల బీర్ ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. మం డలాల్లోని నాయకులు పాత, కొత్త అనే అభిప్రాయం లేకుండా సమన్వయంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక సర్పంచ్, ఎంపీటీసీ జెడ్పీటీసీ స్థానాలు గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్,చిట్యాల మార్కె ట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీలు పులి తిరుపతిరెడ్డి ఓరం సమ్మ య్య, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజప్రతినిధులు కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి



- ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి
- ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బొమ్మెడ సాంబయ్య, కుర్రి అయిలయ్య

నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలన్నింటిని అ మలు చేయాలని ఫిబ్రవరి 20న తలపెట్టిన చలో హై దరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు బొమ్మెడ సాంబయ్య, కుర్రి అయిలయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 20న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇం టిట సౌభాగ్యం అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజా నీకానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మరిచా రన్నారు. పద్నాలుగు నెలలు గడుస్తున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు తయారైందన్నారు. రైతు బంధు ఎకరానికి సైజ15000 చెల్లిస్తామని ప్రకటించి రూ.12వేలకే పరిమితం చేశారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మంజూరు పారదర్శకంగా సాగ కుండా స్థానిక శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యుల , తదితర ప్రజాప్రతినిధులు కూడా కమిటీని పేదలకు ఇచ్చిన ఇళ్లను ఇంటి స్థలాలను ఫైనల్ చేస్తుందని రే వంత్ సర్కార్ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉం దన్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన మొ దటి సంవత్సరంలోపే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యో గాలు భర్తీ చేస్తామని చెప్పి నేటికి 50వేల ఉద్యోగాలు భర్తీ చేయలేదని ఎద్దేవా చేశారు. సుమారు నాలుగు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి సుమారు 40 లక్షల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్నా రు. 6నెలల కాలం గడవకముందే దేశంలో పేరు కలిగిన మేధావి ప్రొఫెసర్ జి హరగోపాల్, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు సంధ్యతో పాటు వంద లాది మంది విప్లవ సంస్థ నాయకులను కార్యకర్తలపై కుట్ర కేసులు మోపుతూనే వస్తున్నదన్నారు. గత ప్ర భుత్వాల వలె బూటకపు ఎన్కౌంటర్లు ఇటీవల ములు గు ఎన్కౌంటర్ వరకు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఈ నియంతృత్వ ఫాసిస్టు విధానానికి స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏకేఎంఎస్ నాయకులు ఈశ్వర్ అక్క, రమ, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్, చిరంజీవి, దాసు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

పీఎంశ్రీ పథకానికి ఎంపిక చేసిన పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ విద్యాశాఖ అధికారులను ఆదేశిం చారు. శనివారం ఐడీఓసి కార్యాలయంలో సంబం ధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల వి ద్యాశాఖ అధికారులతో పిఎం శ్రీ నిధులు వినియోగం, సమగ్ర శిక్షా నిధుల ఖర్చులు, 10 వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధన, ఆపార్ నమోదు, డిఎస్సీ 2008 అభ్యర్థులకు నియామకపత్రాలు జారీ తదిత ర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద జిల్లాలోని టీఎస్ ఎంఎస్ మల్హర్, జడ్పిహె చ్ఎస్ టేకుమట్ల, కాళేశ్వరం, గొల్లబుద్దారం, చెల్పూర్, టీఎస్‌డబ్ల్యూఆర్ఈఎస్ చిట్యాల, టీఎస్ ఎంఎస్ ఘన్‌పూర్, ఎంపీపీఎస్ యమన్‌పల్లి పాఠశాలలు ఎం పిక చేసినట్లు తెలిపారు. ఎనిమిది పాఠశాలలకు రూ. 73,76,640 నిధులు కాగా ఇప్పటి వరకు రూ. 49, 29,356 ఖర్చు చేశారని, మిగిలిన నిధులలో నిర్దేశించిన పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదే శించారు. పీఎంశ్రీ నిధులతో చేపట్టిన కార్యక్రమాలతో డాక్యుమెంట్ తయారు చేయాలని అన్నారు. బాలికలకు స్వీయ రక్షణ కార్యక్రమాలు నిర్వహించా లని, అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగా హన కల్పించాలన్నారు. పాఠశాలల్లో అత్యవసర సేవల ఫోన్ నంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. యు డైస్ నమోదులో జాప్యం జరగొద్దని ఆదేశిం చారు. 10 తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధ నకు కృషి చేయాలన్నారు. డీఎస్సీ 2008 లో ఎంపికైన అభ్యర్థులు జిల్లాలో 43 మంది ఉన్నారని, వారందరి విద్యార్హతలు పరిశీలించి, ఎలాంటి పొర పాట్లుకు తావు లేకుండా పకడ్బందీగా నియామకాలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల నమోదు ఆపా ర్ ప్రక్రియ 58శాతం పూర్తైందని 100శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో పచ్చదనం పెంపునకు విరివిగా మొక్కలు నాటి సంరక్షణకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ సమా వేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, ఎఫ్ఏఓ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



అసంపూర్తి పనులకు బిల్లులు నిలిపేయాలి

- అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం

నవతెలంగాణ-వాజేడు

మండలంలో అభివద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, నాసిరకంగా పనులు చేపట్టి, అసంపూర్తిగా చేసిన పనుల బిల్లులు నిలుపుదల చేయాలని, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెజ్జరి దామోదర్ మాట్లాడుతూ.. 2022 నుండి 2024 వరకు పలు అభివృద్ధి పనులు (మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల లు, గ్రామాలలో సీసీ రోడ్లు నిర్మించేందుకు, పనులు దక్కించుకున్న గుత్తేదారులు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించట్లేదన్నారు. పనులు చేపట్టి సంవ త్సరాలు గడుస్తున్నా పనులు పూర్తి చేయట్లేదన్నారు. అసంపూర్తి పనులను అధికారులు ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పనులు పూర్తయిన వాటికి మాత్రమే బిల్లులు చేయాలని అన్నారు. లేదంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలి పారు. కార్యక్రమంలో మండల నాయకులు బచ్చల కృష్ణబాబు పాల్గొన్నారు.



పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలన

నవతెలంగాణ-గోవిందరావుపేట

పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న వేళ అంతర్గత మూల్యాంకన పరిశీలన నిమిత్తం మండల విద్యాశాఖ అధికారి గొంది దివాకర్ ఆధ్వర్యంలోని పరిశీలక బృందం శనివారం వివిధ పాఠశాలల సందర్శన నిమిత్తం విస్తృతంగా పర్యటిం చారు. కేజీబీవీ చల్వాయి, మెరిట్ హై స్కూల్ గోవిందరావుపేట, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కర్లపల్లి,ఆశ్రమ ఉన్నత పాఠశాల కర్లపల్లి, జిల్లా పరిషత్ హై స్కూల్ దుంపల్లిగూడెం, జిల్లా పరిషత్ హై స్కూల్ చల్వాయి తదితర పాఠశాలలను సందర్శించి అక్కడి రికార్డులను పరిశీలించి విద్యార్థులకు కేటాయించిన మార్కులు గ్రేడుల విధానాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిశీలకులు షేక్ హాజీ నూరానీ, తిరునగరి నరేందర్ పాల్గొన్నారు.

ఇసుక ర్యాంపులపై ఖాకీల నిఘా : ఎస్సై

నవతెలంగాణ-వాజేడు



అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇసుక ర్యాంపులపై ఖాకీల నిఘా ఉంటుందని పేరూరు ఎస్సై కృష్ణప్రసాద్ తెలిపారు. ఉన్నతాది. కారుల సూచనల మేరకు స్టేషన్ పరిధిలో ఉన్న రాంపూర్, భీమారం ఇసుక క్వారీలను రెవెన్యూ డిపార్ట్మెంట్ వారితో కలిసి సందర్శించారు. ఇసుక రవాణా ధారులకు, క్వారీ యాజమాన్యానికి సరైన డీడీలు లేకుండా, ఒక లారికి బదులు మరో లారీలో ఇసుక తరలించినా , నిబంధనలు అతిక్రమించి ఓవర్ లోడ్ ఇసుక తరలించిన, ప్రభుత్వ సూచనలను ఉల్లంఘించి జెసిబిల లోడింగ్ ఛార్జీలు వసూలు చేసినా, ఇతరత్రా అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటా7 మని హెచ్చరించారు.



రాష్ట్రస్థాయి క్రీడలకు విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఈ నెల13 న జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్ కబడ్డీ సెలెక్షన్ లో మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఇద్దరు విద్యార్థులు పాల్గొన్నారు. 8వ తరగతి చదువుతున్న మేరుగు సంజయ్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి గుండెల్లి రాజయ్య తెలిపారు. ఈ నెల 20, 21న వికారాబాద్ జిల్లాలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలో సం జయ్ పాల్గొననున్నట్లు పీడీ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ప్రధానో పాధ్యాయులు విజయ్ పాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు భాగ్యశ్రీ, సురేందర్, కళ్యాణి, అనిల్ కుమార్, కళ్యాణి, కుమారస్వామి, ప్రవీణ్, పద్మ, లలిత, శ్రీకాళ, స్పందన విద్యార్థులు. అభినందించారు.

బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా జి రఘుపతి

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం రాఘవరెడ్డిపేట గ్రామంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గండ్ర జ్యోతి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి ఆదేశాలతో మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో రాఘవరెడ్డి పేట గ్రామ శాఖ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గొల్లపల్లి రఘుపతి, ఉపాధ్యక్షులుగా ఫణి రాజేశం, ప్రధాన కార్యదర్శిగా చింతలపల్లి తిరుపతి, సహాయ కార్యదర్శిగా బొద్దిరెడ్డి కొండల్ రెడ్డి, కోశాధికారిగా కొత్తూరి మనో హర్, ముఖ్య సలహాదారుగా చదువు మహేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా పసరుగొండ లక్ష్మణ్, ఓసి సెల్ అధ్యక్షులుగా తుమ్మేటి రాజు, బీసీ సెల్ అధ్య క్షులు గొల్లపల్లి సురేష్, ఎస్సి సెల్ అధ్యక్షులుగా జీడి వంశీ, కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి జగదీష్, చిలుక వినోద్, వీణవంక యాదగిరి, తుమ్మేటి రాజు, గొల్లపల్లి సురేష్, జీడి వంశీ, గుమ్మడి రాజు ముసపురి వెంకటేష్, మాటూరు రవీందర్, గోల్కొండ విజేందర్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మాజీ ఎంపీటీసీలు ఆది రఘు, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, పోతనవెన ఐల య్య, బందెల నరేష్, మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ పదవీకాలం పొడగింపుపై హర్షం



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పీఏసీఎస్) పాలకవర్గాల పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడగించడంతో తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సంబరాలు నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. పిఏసిఎస్‌లకు 2020 ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించారు. ఐదే ళ్ల పూర్తి కావడంతో ఈనెల 14న వాటి పదవీకాలం పూర్తియింది. ప్రస్తుతం ఎ న్నికలు నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో ప్రభుత్వం పాలకవర్గాల పదవి కాలాన్ని ఆరు నెలలపాటు పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ పార్టీ పెద్దతూండ్ల, అడ్వాలపల్లి గ్రామశాఖల అధ్యక్షులు జక్కుల వెంకటస్వామి యాదవ్, అజ్మీరా రాజునాయక్, యూత్ డివిజన్ కార్యదర్శి రాహుల్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ నాయకులు అడ్వాల మహేష్, కిషన్ నాయక్, నర్సింగరావు, రమణ రెడ్డి, బండ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



మహదేవపూర్ : రాష్ట్రం లోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(డీసీసీబీ) పాలకవర్గం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘల(పాక్స్) పాలకవర్గాల పదవీ కాలన్ని 6 నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మండల కేంద్రంలోని సహకార బ్యాంకు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటీ బారి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రికి మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు చీర్ల తిరుపతి రెడ్డి, ఎండీ ఇబ్రహీం, దాసరి సమ్మయ్య పాల్గొన్నారు.



యాదవుల కుల గణనలో ప్రభుత్వం విఫలం


- తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కోరే రవియాదవ్

నవతెలంగాణ- ములుగు

రాష్ట్రం లో కులగణన చేసినట్లు కుల సంఘాల లెక్కలు తెలిపారని అం దులో యాదవుల కులగణన చేసి తక్కువగా చూపెట్టి కులగణనలో విఫల మైందని తెలంగాణ యాదవ్ మహా సభ రాష్ట్ర కార్యదర్శి కోరే రవి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ కుల గణన పేరుతో యాదవ జనాభాను తక్కువ గా చూపెట్టడం పై ప్రభుత్వ కుట్రలు దాగివున్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయంగా యాదవులను అణిచి వేయాలని చూస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. యాదవ కుల గణన సరిగా చేసి జనాభా లెక్కల ప్రకారం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు మాదం సాగర్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యాదవ జనాభా తక్కువగా చూపెట్టే కుట్రలు మాను కోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు గొర్రె శ్రీనివాస్ యాదవ్ టౌన్ అధ్యక్షులు బైకాని విష్ణు యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి గట్టయ్య బుచ్చన్న యాదవ్ సమ్మన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి

నవతెలంగాణ-గోవిందరావుపేట



సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు టెస్టా ఆధ్వర్యం లో మండలం లోని పస్రా గ్రామంలో భూక్య సుమలత సక్రు నాయక్ ఇంటి వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆర్ సీతా రాంనాయక్, మండల అధ్యక్షులు లాకావత్ నరసింహనాయక్ టెస్ట జిల్లా అధ్య క్షులు భూక్య సక్రు నాయక్ హాజరై మాట్లాడారు. సేవాలాల్ మార్గాన్ని ఆదర్శం గా తీసుకోవాలని, వారి బాటలో నడవాలని అన్నారు. బంజారా సాంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించాలని అన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సెలవు దినంగా ప్రకటించి ఘనంగా జరుపుకునే విధంగా చేయాలన్నారు. కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, పీఏసీఎస్ చైర్మెన్ పన్నాల ఎల్లారెడ్డి మాట్లాడుతూ సేవాలాల్ మార్గంలో బంజారా లు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పులుగుజ్జు వెంకన్న, జెట్టి సోమన్న పంగ శీను, శ్రీకాంత్, ధరా వత్ పున్నంనాయక్, ఆర్ఐ, టీటీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చంద్రకాంత్, కె రఘురాం, బి దేవా, లావుడియా జోగా, భూక్య బాబురావు, అంజి, శేటియా ,తేజ ,సుమలత, భద్రమ్మ, శ్రీరాములు, సూర్యం, ఉమేష్ శివరాం, గోపి, సదర్ లాల్, పీరమ్మ ఐరా వతి, మంగమ్మ, బిక్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
ఆదివారం | ఫిబ్రవరి 16, 2025 | www.navatelangana.com



పరీక్షలకు ప్రణాళికను రూపొందించుకోవాలి

- సమయాన్ని వృథా చేయొద్దు
- పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ జనగామ

2024-25 పదో తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధతకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, అందుకు అనుగుణంగా చదవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విద్యార్థినీవిద్యార్థులకు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని గీతాంజలి పబ్లిక్ పాఠశాలలో ఎస్సీ, బీసీ, మైనారిటీ వసతి గృహాలకు చెందిన పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు 2024-25 వార్షిక పరీక్షలపై ప్రేరణ, అవగాహన తరగతుల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థుల్లో ఉత్తేజాన్ని కలిగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముందుగా పది పరీక్షలకు 31 రోజుల వ్యవధి మాత్రమే ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ సమయాన్ని వథా చేయొద్దని, ప్రతి క్షణాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఏబీసీడీ విభాగాల వారీగా సిలబస్ ను పూర్తిచేసుకోవాలని, ఇప్పటివరకు నేర్చుకుంది, చదివింది ఒక ఎత్తు అయితే పరీక్షలు పూర్తయ్యేంత వరకు విద్యార్థులు చేసే కృషి చాలా ప్రాధాన్యత కలిగిందన్నారు. ఈ వార్షిక పరీక్షల సన్నద్ధతకు ఆరు సూత్రాలను తప్పనిసరిగా అనుసరించాలని, వాటిలో యాక్షన్ ప్లాన్, స్మార్ట్ వర్క్, ఆరోగ్యం, మంచి నిద్ర, సాధన, ప్రేరణ వంటి సూత్రాలను పాటిస్తూ ప్రతి విద్యార్థి పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి, రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డీఎస్సిడిఓ విక్రమ్, మైనారిటీ సంక్షేమ ప్రిన్సిపాల్స్ కుమారస్వామి, అనిల్, ఎస్సీ, బీసీ వసతి గృహాల అధికారులు, నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటీసీ వంశీధర్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం



జిల్లా కేంద్రం గాయత్రి గార్డెన్ నందు మండలంలోని కుందారం గ్రామానికి చెందిన అమతం వినయ్ వివాహానికి కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్‌రెడ్డి శనివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటుగా మండల పార్టీ అధ్య క్షులు జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్ , మార్కెట్ డైరె క్టర్ నీలం మోహన్, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, మాజీ మార్కెట్ డైరెక్టర్ బుసిగంపల ఆంజనేయులు, ఫిషర్ మాన్ డిపార్ట్మెంట్ రాష్ట్ర నాయకులు పిట్టల రాజు, సోషల్ మీడియా నాయకులు రాజు, ఓరుగంటి రాజు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం



అసోసియేషన్ సభ్యుడు గణిపాక నర్సయ్య కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. కాగా శనివారం మండలంలోని షామీర్‌పేట గ్రామంలో ఎస్సీ,ఎస్టీఅసోసియేషన్ సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవి ,సురేష్, డివిజన్ కార్యదర్శి సభ్యులు ప్రసాద్, బి.రవి, మదార్, రవీందర్, మనోహర్ పాల్గొన్నారు.



పాలకుర్తి: మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన తూటి నాగన్న ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడంతో పాలకుర్తి గ్రామానికి చెందిన కడుగుల మానస నిరంజన్‌రెడ్డి దంపతుల సహకారంతో శనివారం అమ్మా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ మృతుని కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ దాతల సహకారంతో అమ్మాచారిటబుల్ ట్రస్ట్ పేదలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ , చిలకాని భాస్కర్, బండిపెళ్లి మధు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి గ్రామానికి చెందిన నిరుపేద విశ్వబ్రాహ్మణ కుటుంబానికి శనివారం స్వర్ణకార సంఘం ఆర్థిక చేయూత నందిచి అండగా నిలిచారు. పాలకుర్తి గ్రామానికి చెందిన నిరుపేద విశ్వబ్రాహ్మణుడు మరోజు భీష్మాచారి(అంధుడు), ఉపేంద్ర దంపతుల కుమార్తె సజన వివాహానికి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో 13,116లు ఆర్థిక సహాయాన్ని అందశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు శ్రీపాద ఉప్పలచారి, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ముత్తోజు రాజు,కార్యదర్శి కడార్ల భానుచందర్, కందుకూరి రాజేంద్ర చారి,కొండపర్తి విష్ణు మూర్తి,నంగునూరు సత్యం, శ్రీరాములు పాల్గొన్నారు.

సహకార రుణాల వసూలు రూ.238 కోట్లే

మూడు పీఏసీఎస్‌ల సమాచారం లేదన్న డీసిఓ సిబ్బంది

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2020 ఫిబ్రవరి 15న 5 సంవత్సరాల కోసం ఎన్నికైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఈ ఐదు సంవత్సరాలలో జిల్లాలోని 14 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో జరిగిన ఆర్థిక లావాదేవీల గురించి కానీ చేసిన ధాన్యం కొనుగోలు వ్యాపారం గురించి కానీ జిల్లా సహకార శాఖ అధికారి కార్యాలయంలో సమగ్రమైన సమాచారం లేదనేది విస్పష్టం. పిఎసిఎస్‌ల సాఫ్ట్వేర్ తో డిసిఒ కార్యాలయానికి అనుసంధానం లేదనే అంశాన్ని 'నవతెలంగాణ' దినపత్రిక ప్రత్యేక ప్రత్యేక కథనం ద్వారా వెలుగులోకి తెచ్చింది. మొత్తం మీద జిల్లాలోని 14 పీఏసీఎస్ ల ఆర్థిక వ్యవహారాల గురించి ఆరా తీస్తే లింగాలగణపురం మండలం కళ్లెం, పిఎసిఎస్ కొడకండ్ల మండల కేంద్రంలోని ఎఫ్ ఎస్ సి ఎస్, రఘునాథపల్లి మండలం నిడిగొండ పీఏసీఎస్ ల ఆర్థికపరమైన వివరాలు లభించలేదు. కళ్లెం పిఎస్‌లో నిధుల గోల్మాల్ జరిగిందనే అంశంపై అధికారులు విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. 3 పిఎసిఎస్‌లు మినహా మిగతా 11 పీఏసీఎస్ లు 2020 నుండి 2025 వరకు ఐదేళ్ల పదవీకాలంలో 253,36,19,240 రుణాలను తమ సభ్యులైన రైతులకు అందజేశాయి. వాటిలో 238,50,94,413 తిరిగి వసూలయ్యాయి. ఇంకా దాదాపు 15 కోట్ల రూపాయలు వసూలు కావాల్సి ఉంది. ఇందులో అత్యధికంగా దేవరుప్పుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తమ సభ్యులకు ఈ ఐదేళ్లలో 94,81,94,345 కోట్ల రుణాలను అందించి 92,01,92,559 కోట్లను వసూలు చేసింది. ఎల్లరాయిని తొర్రూర్ పిఎసిఎస్ 35,33,83,525 కోట్ల రుణాలను ఇచ్చి 35,30,23,937 వసూలు చేసి రుణాల చెల్లింపులు. రుణాల చెల్లింపులో ద్వితీయ స్థానం, వసూళ్లలో ప్రథమ స్థానంలో నిలిచింది. లింగాలగణపురం పిఎసిఎస్ 33,76,69,461 రైతులకు రుణాలను ఇచ్చి 31,65,14,605 నిధులను రాబట్టుకొని జిల్లాలో మూడో స్థానాన్ని చేరుకుంది. ఇక అత్యల్పంగా జనగామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులైన తమ రైతులకు 5,79,65,979 రుణాలను ఇచ్చి 4,07,17,142 నిధులను రాబట్టుకొని రుణాల చెల్లింపులో జిల్లాలోనే చిట్టచివరి స్థానాన్ని నిలుపుకుంది. ఈ సమాచారం అంతా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉపయోగించే ఇంటలెక్టివ్ సాఫ్ట్వేర్ నుండి పొందినవే. కళ్లెం, కొడకండ్ల, నిడిగొండ పిఎసిఎస్ ల వివరాలు ఇంటలెక్టివ్ సాఫ్ట్వేర్ లో అందు బాటులో లేవని సహకార శాఖ జిల్లా కార్యాలయం సిబ్బంది ద్వారా తెలిసింది.

కాగా రుణాల చెల్లింపు వసూళ్లలో మొదటి స్థానంలో ఉన్న దేవరుప్పులకు, చివరి స్థానంలో నిలిచిన జనగామ పి ఎస్ సి ఎస్ కు మధ్య వ్యత్యాసం ఎంతో భారీగా ఉండడం గమనించదగ్గ అంశం. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం పదవీకాలం ముగిసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీ కాలాన్ని మరో ఆరు నెలల పాటు తెలంగాణ ప్రభుత్వం పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందే.

2008 డీఎస్సీ అభ్యర్థులకు కౌన్సెలింగ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



డీఎస్సీ 2008 ద్వారా గుర్తించబడి జిల్లాకు కేటాయించబడిన 33 మంది అభ్యర్థులకు కాంట్రాక్ పద్ధతి ద్వారా శనివారం కలెక్టరేట్ లో కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలను కేటాయించారు. అపాయింట్ ఆర్డర్ పొందిన వారు సోమవారం నాడు సంబంధిత మండల విద్యాశాఖ అధికారి దగ్గర రిపోర్ట్ చేసి,100 రూపాయల బాండ్ పేపరుతో పాటు సర్టిఫికెట్ జీరాక్స్ కాపీలను అందచేసి జాయినింగ్ ఆర్డర్ పొందాల్సి ఉంటుంది. కాగా 2008 డీఎస్సీ అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 1382 మందిని ఎంపిక చేసి ఒప్పంద ఉపాధ్యాయులుగా తీసుకునేందుకు నిర్ణయించుకుంది. జనగామ జిల్లాకు 33 అభ్యర్థులను కేటాయించింది. దాదాపు 250 కి పైగా ఉన్న ఉపాధ్యాయ ఖాళీల్లో వీరిని సర్దుబాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్, సిబ్బంది రవికుమార్, యాదగిరి, మల్లికార్జున్, శ్రీధర్, నూరొద్దీన్, మెరుగు రామరాజు, కిరణ్, జిల్లా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

- పోలింగ్ విధుల పట్ల పూర్తి పరిజ్ఞానం ఉండాలి
- పీఓలు, ఏపీఓలు, ఓపీఓల పాత్ర కీలకం
- పీఓలు, ఏపీఓలు, ఓపీఓలకు శిక్షణలో కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని, అందుకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియపై సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి ఆయన వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై సెక్టార్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు మొదటి విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం (12) పోలింగ్ కేంద్రాలకు గాను (1,002) ఓటర్లు ఉన్నారని తెలిపారు. అలాగే ఒక రూట్ కు మూడు మండలాల చొప్పున నాలుగు రూట్ లను ఏర్పాటు చేశామని, నలుగురు సెక్టోరియల్ అధికారులను నియమించామని, అందులో భాగంగా మొదటి రూట్ లో జనగామ, లింగాల ఘనపురం, రఘునాథపల్లి మండలాలు ఉండగా, రెండవ రూట్ లో కొడకండ్ల, దేవరుప్పుల, పాలకుర్తి మండలాలు, మూడవ రూట్ పరిధిలో చిల్పూర్, ఘనపూర్ (స్టేషన్), జాఫర్గఢ్ మండలాలు రాగా, నాలుగవ రూట్ పరిధికి నర్మెట, బచ్చన్నపేట, తరిగొప్పుల మండలాలు వస్తాయని వెల్లడించారు. ఈ ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించుటలో పీఓలు, ఏపీఓలు, ఓపీఓల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అందుకోసం (17) మంది పీఓలు, (18) మంది ఏపీఓలు, (37) మంది ఓపీఓలు, (18) మంది మైక్రో అబ్జర్వర్ లకు విధులు కేటాయించామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు సమన్వయంతో పనిచేయాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఓటర్లు బ్యాలెట్ బాక్స్ లలో బ్యాలెట్ పేపర్ తో ఓటు వేస్తున్నందున నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి టోకెన్ నంబర్ లు అందించి ఓటింగ్ వేయించాలన్నారు. బ్యాలెట్ జారీ, తదుపరి కౌంటర్ ఫైల్ పై ఓటరు సంతకం తీసుకోవాలన్నారు. పురుష, మహిళా ఓటర్ల సంఖ్యను నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. బ్యాలెట్ పేపరును ఓటరుకు ఇచ్చేటప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అలాగే ఓటర్లు ఓటు హక్కు వినియోగంలో పోలింగ్ సిబ్బంది ఇచ్చిన వాయిలెట్ రంగు పెన్ తో పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా క్రమ సంఖ్యలు వేయాలని తెలిపారు. ఓటరు ఓటు వేసే వ్యక్తి పేరు ప్రక్కన 1 నుంచి నంబర్లు వేయాలని, నంబర్లు వేయకపోతే ఓటు చెల్లుబాటు కాదని తెలిపారు. పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బ్యాలెట్ చెల్లుబాటు కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి బ్యాలెట్ పేపర్ పై పోలింగ్ అధికారి సంతకం చేయాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లను ఓపెన్ చేసి చూపాలని తెలిపారు. వాటికి పకడ్బందీగా సీల్ వేయాలన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తామని వివరించారు. ఫార్మ్ - 16, పేపర్ సీల్ అకౌంట్ లను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఓటరుకు ఎడమ చేతి చూపుడు వేలుకు ఇండిబుల్ ఇంకు పెట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు.



కలెక్టర్ కార్యాలయంలోనే ...

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోనే పోలింగ్ మెటీరియల్ పంపిణీ (డిస్ట్రిబ్యూషన్), రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అధికార యంత్రాంగం ఏర్పాటు చేసిన వాహనంలో సంబంధిత రూట్ ల ద్వారానే పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడాలన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం వ్యవహరించకూడదని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకుముందు పోలింగ్ విధులు, నిర్వహణ, పోలింగ్ అధికారులు నింపాల్సిన వివిధ ఫార్మ్ ల గురించి, పోలింగ్ కేంద్రంలో కల్పించాల్సిన కనీస సదుపాయాలు, బ్యాలెట్ పేపర్ లో ఓటరు మార్కింగ్, ఎన్నికల చట్టాల నియమనిబంధనలు, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానం, బ్యాలెట్ బాక్సుల సీలింగ్ విధానంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన బాధ్యతలపై సెక్టార్ అధికారులు, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలకు మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, సెక్టార్ అధికారులు, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ స్ఫూర్తితో గిరిజనులు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి





- సాంప్రదాయ దుస్తులను భావితరాలకు అందించాలి
- బంజారాల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నతుడు సేవాలాల్ మహారాజ్
- నాలుగేళ్లలో మండలానికో సేవాలాల్ భవనం ఏర్పాటు
- సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

సేవాలాల్ స్ఫూర్తితో గిరిజనులు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో గల సేవాలాల్ మందిర నిర్మాణ వద్ద ఏర్పాటు చేసిన భోగ్ బండారో కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గస్థాయి సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ బంజారాల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప మహానుభావుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ గిరిజనులకు ఆది పురుషుడని, గిరిజనులను ఐక్యం చేసి గిరిజనులు సన్మార్గంలో నడిచేందుకు కషిచేసిన గొప్ప స్ఫూర్తిదాత అని అన్నారు. సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో గిరిజనుల అభ్యున్నతికి కషి చేస్తానని తెలిపారు. 2023లో గిరిజనులు వెన్నంటి ఉన్నారని గుర్తు చేశారు. గిరిజనులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. గిరిజనులు అన్ని రంగాల్లో అభివద్ధి చెందినప్పుడే సేవాలాల్ మహారాజ్ ఆశయాలకు ఆదర్శంగా ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు రాబోవు నాలుగేళ్లలో సేవాలాల్ భవనాలను నిర్మిస్తానని భరోసా ఇచ్చారు. గిరిజనులు అండగా నిలబడి ఆదరించారని, రాబోవు రోజుల్లో గిరిజనులు అండగా నిలవాలని కోరారు. గిరిజనులు వెనుకబడడంతో నేటికీ తండాలు అభివద్ధి చెందలేదని, తండాలను అభివద్ధి చేయడమే తన ముందున్న కర్తవ్యం అన్నారు. నియోజకవర్గ కేంద్రం పాలకుర్తిలో సేవాలాల్ ఆలయ నిర్మాణ మందిరం ఆదర్శంగా ఉండే విధంగా నిర్మిస్తామని తెలిపారు. మందిర నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. గిరిజనులను తప్పుదోవ పట్టించేందుకు కొంతమంది కుట్రలు చేస్తున్నారని, వారి మాయ మాటల ఉచ్చులో గిరిజనులు పడి మోసపోవద్దని తెలిపారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయ వేషధారణలో ఉన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు గిరిజన మహిళలతో కలిసి నత్యం చేశారు. గిరిజన వేషధారణలో గిరిజనులందరినీ ఆకట్టుకున్నారు. సేవాలాల్ స్ఫూర్తితో గిరిజనుల వేషధారణలో ఉండటం ఆనందంగా ఉందన్నారు.అడవి బిడ్డల ప్రకతి ఆరాధన, ఆధ్యాత్మిక దక్పథం, సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడేందుకు సేవాలాల్ మహారాజ్ జీవితాంతం పోరాటం సాగించారని గుర్తు చేశారు. అందరూ సరైన మార్గంలో నడవాలని, మహిళలను గౌరవిస్తూ దురలవాట్లకు దూరంగా ఉండే జాతిని స్థాపించేందుకు పాటుపడిన సేవాలాల్ మహారాజ్ ఆశయాలను సాధించేందుకు గిరిజనులు కృషి చేయాలన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కషి చేస్తుందని తెలిపారు.ఈ వేడుకలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసి గిరిజనులపై ప్రేమ, అభిమానాన్ని చాటుకుందని వెల్లడించారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో నీతి, నిజాయితీకి బంజారాలు తార్కాణమని, బంజారా సంస్కృతి , సాంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, ఉత్సాహ కమిటీ గౌరవ అధ్యక్షులు ధరావత్ ధరావత్ సురేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి ధరావత్ రాజేష్ నాయక్, బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు, జాటోతు నెహ్రూ నాయక్, సీతారాం నాయక్, జాటోత్ రవి నాయక్, శ్రీను నాయక్, యాదగిరి నాయక్,ప్రవీణ్ నాయక్, సజ్జన్ నాయక్, రామ్ సింగ్, హరిలాల్ నాయక్, గోపాల్,లాస్య నాయక్, కిషన్ నాయక్, రవి నాయక్, యాకూబ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఏక్ జాత్..ఏక్ వాత్..ఏక్ సాత్..

- సేవాలాల్ జయంతి సందర్భంగా భోగ్ బండారో

నవతెలంగాణ-జనగామ



లంబాడి గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా శనివారం జనగామ పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో బంజారాల సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ మూడ్ లక్ష్మణ్ నాయక్ ఇంటి వద్ద ఘనంగా లంబాడి జాతి సాంప్రదాయం ప్రకారం భోగ్ బండారో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతి సీనియర్ నాయకులు మూడ్ లక్ష్మణ్ నాయక్, డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, అజ్మీరా స్వామి నాయక్, భూక్యా చందునాయక్ లు మాట్లాడుతూ సేవాలాల్ బోధించిన ఐక్యత ఏక్ జాత్ ఏక్ వాత్ ఏక్ సాత్ నినాదాలను ముందుకు తీసుకొనివెళ్లి బంజారా జాతిని, లంబాడీల ఐక్యతను చాటుతామన్నారు.బంజారాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే పార్లమెంటు, రాష్ట్రపతి భవనం నిర్మాణానికి భూమి దానం ఇచ్చిన లక్కీ షా బంజారా చరిత్ర బంజారా జాతికున్నదని చెప్పారు. కాబట్టి దేశవ్యాప్తంగా సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించి, క్యాలెండర్ ఇయర్ లో చేర్చి సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే దేశవ్యాప్తంగా ఎస్టి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని కోరారు.

అదేవిధంగా జనగామ జిల్లా కేంద్రంలో బంజారా భవన్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించి నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి భిక్కునాయక్, నాయకులు భూక్యా వాసునాయక్, లకావత్ నరేష్ నాయక్, డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ రఘునాయక్, కుర్ర రాజేందర్, ధారావత్ నాగేందర్, బానోత్ హరిలాల్, అజ్మీర సురేష్, భానోత్ జయరాం, లాల్యానాయక్, ధరావత్ శంకర్, ధరావత్ మహేందర్, కొర్ర కాలురామ్, రామావత్ మీట్యానాయక్, లచ్చిరాం, దస్రు, సోముల, కీమా, నవీన్ నాయక్, కిషన్ గోర్సింగ్, జితేందర్, బాలునాయక్, వాకుడోత్ అనిత, శివరాం వెంకన్న, వెంకటేశ్వర్లు, పాండు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో...

జనగామ ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల జనగామలో 286వ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం, హెచ్ డబ్ల్యుఓ హరిచంద్, స్టాఫ్ సెక్రటరీ బి. వాసు పాఠశాలలో 200 మంది విద్యార్థుల సమక్షంలో భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్టాఫ్ సెక్రటరీ వాసు మాట్లాడుతూ సుమారుగా 300 సంవత్సరాల క్రితమే బంజారా గిరిజనులను ఒక్కతాటిపైకి తేవడానికి, వారిని సన్మార్గంలో నడపడానికి దైవికంగా ముందుకు తీసుకెళ్లడానికి, తన జీవితాన్ని త్యాగం చేసిన మహా వ్యక్తి మహా పురుషుడు సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వంట మనుషులు రమా, రసుల, సుజాత, లక్ష్మి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని వల్మీడీ గ్రామానికి చెందిన వీరమల్ల సూర్యకళ వెంకన్న దంపతుల కుమార్తె అఖిల, సతీష్ వివాహ వేడుకలు శనివారం మండలంలోని బందావన్ గార్డెన్ లో జరగడంతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి, బీసు యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

త్రాగు, సాగునీటి సమస్య నివారణకు చర్యలు

సాగు చేసిన ప్రతి ఎకరాకు నీరు అందించాలి

మిషన్ భగీరథ, ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



నియోజకవర్గంలో త్రాగు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మిషన్ భగీరథ, ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయా శాఖల అధికారులతో ఫోన్ లో మాట్లాడుతూ గ్రామాల వారీగా తాగు నీటి సరఫరా పరిస్థితులను సమీక్షించి, అవసరమైన చోట్ల మరమ్మత్తులు, నిర్వహణ పనులను చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. పంటలు సాగు చేసుకున్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని, సాగు చేసిన పంటలు ఎండిపోకుండా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. త్రాగునీటి విషయంలో, పంటలకు సాగు నీటి సరఫరాలో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. త్రాగు, సాగునీటి సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అధికారులు దృష్టి పెట్టాలన్నారు.

టీఎస్‌కి తండాలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు


నవతెలంగాణ-పాలకుర్తి



గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించ కొని మండలంలోని టీఎస్ కే తండాలో సేవాలాల్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ పూజారి ధరావత్ మంగ్య నాయక్ తో కలిసి చైర్మన్ తిరుపతి నాయక్ భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. భోగ్ బండా రో కార్యక్రమానికి గిరిజన మహిళలు గిరిజన వేషధారణ దుస్తులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తిరుపతి నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని తెలంగాణ రాష్ట్రంలో సేవాలాల్ ఆలయం టిఎస్కే తండాలో ఉండటం తెలంగాణకే స్ఫూర్తిదాయకమన్నారు. 1985లో ఆల యాన్ని నిర్మించామని తెలిపారు. ఆలయ అభివద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే జయంతి వేడుకలు టిఎస్కే తండాలో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధారావత్ బాలు నాయక్, తండావాసులు ధారావత్ రమేష్ నాయక్, భూక్య గోరియనాయక్, భూక్య మధునాయక్, భూక్య ఆలునాయక్, రవినాయక్, భానునాయక్, యాకునాయక్ తదితరులు పాల్గొన్నారు.

5వ తరగతి చిన్నారికి కరాటేలో గోల్డ్ మెడల్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



5వ తరగతి చదువుతున్న విద్యార్థిని కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్ లో మొదటి బహుమతి గోల్డ్ మెడల్ సాధించింది. విద్యార్థి చూపిన ప్రతిభకు పలువురు అభినందనలు తెలిపారు. జిల్లాలోని రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన గర్వందుల అశోక్ కూతురు అద్విత జనగామలో ఐదవ తరగతి చదువుతోంది. అక్కడి పాఠశాలలో ఇచ్చిన శిక్షణతో నాలుగు రోజుల క్రితం ఏపీలోని వైజాగ్ లో 3 రోజుల క్రితం నిర్వహించిన ద్వితీయ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొని గోల్డ్ మెడల్ పొందింది.

నవతెలంగాణ
మహబూబాబాద్
ఆదివారం ఫిబ్రవరి 16, 2024
www.navatelangana.com

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ మహబూబాబాద్

వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండే వార్డెన్లపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ హెచ్చరించారు మహబూబాబాద్‌లోని జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతి రావు పూలె, గిరిజన సంక్షేమ హాస్టల్‌ను కలెక్టర్ సందర్శించి మాట్లాడారు. ముందుగా మహాత్మజ్యోతిరావు పూలె హాస్టల్‌లోని డైనింగ్‌హాల్‌ను, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారాన్ని అడిగి తెలుసుకున్నారు. అక్కడే వున్న 10వ తరగతి విద్యార్థి శశిమానేంద్రను సాయంత్రం అందించే స్నాక్స్ ఆహారం, చదువు గూర్చి అడిగి తెలుసుకున్నారు.అనంతరం గిరిజన సంక్షేమ హాస్టల్ బాయ్స్ హాస్టల్లో ను సందర్శించారు, డైనింగ్ హల్‌ను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ తెలుసుకున్నారు. టాయిలెట్లు, చేతులు కడిగే పంపు వద్ద వున్న అపరిశుభ్రమైన వాతావరణాన్ని వెంటనే తొలగించాలాన్నారు. పదో తరగతి విద్యార్థులు,ప్రభాస్ పవన్ కళ్యాణ్, చరణ్ సాయిలతో మాట్లాడుతూ హాస్టల్‌లో కల్పిస్తున్న సదుపాయాలపై, వారికి అందుతున్న ఆహారం, విద్యపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల్లోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా సానిటేషన్ చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట వసతి గృహాల ప్రిన్సిపల్, హాస్టల్ వెల్ఫేర్ అధికారి సిబ్బంది పాల్గొన్నారు.



మిర్చికి కనీస మద్దతు ధర రూ.25వేలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య

నవతెలంగాణ-మరిపెడ

ఎన్నో ఆశలు పెట్టుకొని మిర్చి పంట వేసిన రైతులకు మార్కెట్‌కి వెళితే నిరాశే మిగులుతుందని, మిర్చికి కనీస మద్దతు ధర రూ. 25వేలు ఇవ్వాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం కందల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ము ఖ్యగా అతిథిగా హాజరైన అల్వాల వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ధర దారుణంగా పడిపోతుందని, రూ.25వేలు ఉండాల్సిన ధరను వ్యాపారులు రూ. 12వేలకు తగ్గించి గిట్టుబాటు లేకుండా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు జరుగుతున్నా నిమ్మకు నీరు ఎత్తినట్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, మిర్చి బోర్డు ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంతో పాటు మార్కెట్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో మిర్చికి కనీస మద్దతు ధర రూ. 15వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఆచరణలో శూన్యమైందన్నారు. లక్షల రూపాయల పెట్టుబడులు పెడితే మార్కెట్‌లో మిర్చికి వేల రూపాయల ధర పలకడంతో రైతులు అప్పులపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గుణగంటి మోహన్ ,మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న, కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య ,దంతు మమత పాల్గొన్నారు.



డీఎస్సీ 2008 ఉపాధ్యాయుల నియామకంలో..

హెచ్‌ఆర్ఏ ప్రామాణికంగా తీసుకోకూడదు

నవతెలంగాణ మహబూబాబాద్

డీఎస్సీ 2008 ఉపాధ్యాయుల నియామకంలో హెచ్‌ఆర్ఏ ప్రామాణికంగా తీసుకోకూడదని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాసి రమేష్ కోరారు. శనివారం నిర్వహించిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) కార్య కర్తల సమావేశంలో జిల్లా అధ్య క్షులు బలాస్టి రమేష్ మాట్లా డుతూ డీఎస్సీ-2008 ద్వారా నియా మకం కాబడే ఉపా ధ్యాయులను హెచ్‌ఆర్ఏ స్థానాల్లో కాకుండా ఇతర ప్రాంతాల పాఠశాలలకు కేటాయించేందుకు అధికారులు తీసుకున్న నిర్ణయం సరికాదని, హెచ్‌ఆర్ఏ ప్రాంతాల్లో నియామకం కాబడిన కాంట్రాక్టు ప్రాతిపదికన కావడం వల్ల ఏ ఇబ్బందీ వుండదని టిపిటిఎఫ్ భావిస్తుంది. అంతేకాకుండా కేవలం బేసిక్ పేతో పని చేస్తారు కాబట్టి వారిని దూరప్రాంతాలకు సర్దుబాటు చేసినట్లయితే ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పని మానివేసే ప్రమాదం ఉందన్నారు. హెచ్‌ఆర్ఏ ప్రమాణికంగా కాకుండా అవసరమున్న చోట ఖాళీలను నింపాలని జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిషా శ్రీనివాసులు, గార్ల మండల అధ్యక్షులు పాపావత్ యాదగిరి పాల్గొన్నారు.



గిరిజన విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్

సేవాలాల్ స్ఫూర్తితో పేద గిరిజన విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేసినట్లు గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ తెలిపారు. శనివారం మానుకోట పట్టణ శివారు సాలర్ తండాలోని మండల ప్రజాపరిషథ్ ప్రాథమిక పాఠశాలలో గిరిజన చైతన్య వేదిక అధ్య క్షులు కిషన్‌నాయక్ ఆధ్వ ర్యంలో సంత్‌సేవాలాల్ మహా రాజ్ 286వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద గిరిజన విద్యార్థులకు నోట్ బుక్, పుస్తకాలు, పెన్సిల్, పెన్నులను అందజేశారు. అనంతరం కిషన్‌నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ స్ఫూర్తితో విద్యార్థులు చదువుకోవాలని సూచించారు. మహిళల చైతన్య కోసం విద్య కోసం సామాజిక మార్పు కోసం, బంజారా జాతి విజ్ఞానం కోసం ఎంతో కృషి చేశారని సంత్‌లాల్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మహమ్మద్ రిజ్వానా ,తెలంగాణ గిరిజన సంఘము జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్,కో ఆర్డినేటర్ లింగాల సాగర్, అంగన్వాడీ ఉపాధ్యాయులు లలిత, యాకమ్మ విజయ, రమ్య ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా అధ్యక్షులు మనోహర్ చౌహన్, విద్యార్థులు పాల్గొన్నారు.



గుడుంబా కేసులో ఒకరు రిమాండ్, ఇద్దరు బైండోవర్

- ఎక్సైజ్ హౌస్ ఆఫీసర్ ప్రవీణ్

నవతెలంగాణ తొర్రూరు

తొర్రూరు ఎక్సైజ్ పరిధిలోనిపలు ప్రాంతాల్లో శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన దాడుల్లో నాటుసారా, అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్న ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపి, మరో ఇద్దరిని తహసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసినట్లు ఎక్సైజ్ ఏఈఎస్, తొర్రూరు ఇంచార్జ్ రాజేశుని ప్రవీణ్ తెలిపారు. సారా విక్రయిస్తూ పట్టుబడిన కేసులో పట్టుబడి బైండోవర్ ఉల్లంఘించిన వ్యవహారంలో తొర్రూరుకు బొమ్మనబోయిన వెంకన్నను ఖమ్మం జైలుకు తరలించినట్లు తెలిపారు. తొర్రూరు దుబ్బతండాకు చెందిన ధరావత్ యాకూబ్, పెద్ద వంగర మండలం వంపు తండకు చెందిన ధరావత్ శ్రీను అనే వ్యక్తులు బైండోవర్‌ను ఉల్లంఘించినందుకు రూ. 90వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. గుడుంబాను పూర్తిగా నిర్మూలించేందుకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేస్తున్నట్టు తెలిఆపరు. టాస్క్ ఫోర్స్, ఎన్ఫోర్స్మెంట్ విభాగాలు గుడుంబా ప్రభావిత ప్రాంతాల్లో దాడులు కొనసాగిస్తుందని తెలిపారు. యువత మత్తుపదార్థాల జోలికి పోవద్దని సూచించారు. గుడుంబా, గంజాయితో కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని అన్నారు. గుడుంబా, ఇతర మత్తుపదార్థాల విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై రవళిరెడ్డి పాల్గొన్నారు.



నీలికుర్తి ఫీల్డ్‌అసిస్టెంట్ సస్పెండ్

నవతెలంగాణ ఎఫెక్ట్

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని నీలికుర్తి గ్రామంలో మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఉప్పలయ్య లక్షల రూపాయల అవినీతి ఆరోపణలపై ఇటీవల కాలంలో 'నవతెలంగాణ' ప్రత్యేక కథనంపై జిల్లా అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో అతన్ని తొలగిస్తున్నట్లు సంస్థగత నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. శనివారం స్థానిక పంచాయతీ కార్యదర్శి జి సంతోష్‌రెడ్డికి అధికారులు ఫోను ద్వారా సమాచారం ఇచ్చారు. ఫీల్డ్‌అసిస్టెంట్ దగ్గర ఉన్న సిమ్‌కార్డ్, రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎంపీడీవో పి విజయ తెలిపారు. కాగా 'నవతెలంగాణ'లో వచ్చిన ప్రత్యేక కథనంపై ప్రజల నుండి విశేష స్పందన లభించింది.


ఉపాధి హామీలో కొనసాగుతున్న అవినీ...

అప్పులు తీరేదెట్లా ?

- ఎర్ర బంగారం దళారుల పాలు
- మిర్చి రైతు కంట్లో కన్నీళ్లు
- పెరిగిన పెట్టుబడి.. తగ్గిన దిగుబడి !
- ఏటేటా తగ్గుతున్న మిర్చి సాగు
- వ్యాపారుల సిండికేట్.. పడిపోయిన ధరలు
- నల్లి వైరస్, బొబ్బరోగంతో నష్టపోయిన మిర్చి రైతు
- మానుకోట జిల్లాలో రూ.9 కోట్ల నష్టం



నవతెలంగాణ-మహబూబాబాద్

"తనకున్న 3ఎకరాల వ్యవసాయ భూమిలో మిర్చి రెండు ఎకరాలు, వరి ఒక ఎకరం సాగు చేశాడు. పంట పెట్టుబడుల కోసం రూ.5లక్షలు అప్పు చేశాడు అనారోగ్యానికి గురైన తల్లి ఆస్పత్రి ఖర్చులకోసం మరో రూ.2లక్షలు అప్పు చేశాడు. మొత్తం రూ.7లక్షల అప్పు భారం మీద పడింది. మిర్చికి పెట్టుబడికి గిట్టుబాటు కాలేదు. నల్లి వైరస్, బొబ్బరోగంతో మిరప పంట నాశనమైంది. దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. పండిన ఐదారు క్వింటాళ్లకు మార్కెట్‌లో ధర లేదు. అప్పులు తీర్చే మార్గం లేక బతుకు గడిచే పరిస్థితి లేక మళ్ళీ పెట్టుబడికి డబ్బులు పుడతాయో లేదో అనే భయంతో గత నెల తన స్వ గృహంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసు కు న్నాడు." ఇది ఈ ఒక్క రైతు దుస్థితే కాదు మహబూ బాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న మిర్చి రైతుల దీనస్థితి.

ఓవైపు పెరుగుతున్న పెట్టుబడులు.. తగ్గుతున్న దిగుబడులు, మరోవైపు ఏటేటా పడిపోతున్న ధరలు. దీనికి తోడు చీడపీడల బెడద. ఫలితంగా ఎర్ర బంగారం సాగు తగ్గిపోతోంది. గతేడాదితో పోలిస్తే క్వింటా మిర్చికి రూ.10,000 తగ్గినా మిర్చి ధర.20వేల నుంచి రూ.30,000 పెరిగినా... పెట్టుబడికి, ఖర్చుకు, ఆదాయానికి పొంతన లేకుండా పోతోంది. పెట్టుబడి పెరిగి దిగుబడి తగ్గిపోతోంది. సందట్లో సడేమియాలా.. మార్కెట్‌లో దళారుల జోక్యం పెరిగి మిర్చి రైతులు దగాపడుతున్నారు. చివరకు అన్నదాతలు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యల పాలవుతుండగా.. వ్యాపారులు ఏటేటా ఆదాయం పెంచుకొని కుబేర్లవుతున్న పరిస్థితి. ప్రభుత్వాలు సైతం పట్టించుకోక పోవడంతో అన్నదాత పరిస్థితి దినదినగండంగా మారుతోంది. ఇందుకు మహబూబాబాద్ జిల్లాలోని మిర్చి రైతుల దీన దుస్థితే నిదర్శనం. మానుకోట జిల్లావ్యాప్తంగా గతేడాది 18 మండలాల్లో 70,270 ఎకరాల్లో మిర్చి సాగు చేయగా ఈ ఏడాది(2024 - 2025)లో కేవలం 48,061 ఎకరాల మిర్చి మాత్రమే సాగు చేశారు. ఈఏడాది అత్యధికంగా నరసిం హులపేట మండలంలో 9076ఎకరాల్లో మిర్చి సాగు చేయగా కనిష్టంగా గంగారం మండలంలో 151 ఎకరాలు మాత్రమే మిర్చి సాగు చేశారు. గత ఐదు సంవత్సరాలతో పోలిస్తే ఏటా 30వేల ఎకరాలు మిర్చి సాగు తగ్గుతూ వస్తోంది. పెట్టుబడులు పెరగడం, ధరలు తగ్గడం, చీడపీడల మూలంగా రైతులు మిర్చి సాగు తగ్గిస్తున్నారు. గత ఏడాది మహబూ బాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో క్వింటా మిర్చికి రూ. 20,000 నుంచి రూ. 24వేల వరకు ధర పలికింది. సరాసరి ధర రూ. 22000 ఉంది. ఈఏడాది కేవలం రూ. 10వేల నుంచి రూ. 14,000 వరకు మాత్రమే ధర పలుకుతుంది. సరాసరి ధర రూ. 12 వేలుగా ఉంది ఈ లెక్కన ఒక ఎకరానికి మిర్చి కి రైతు రూ. 10వేలు నష్టపోతున్నాడు. మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో అధికారులు జనవరి 24న మిర్చి కొనుగోలు ప్రారంభించారు. ఆలెక్కన ఇప్పటివరకు వ్యవసాయ మార్కెట్‌కు 9,599 క్వింటాళ్ల మిర్చి వచ్చింది. జనవరి 24వ తేదీన 964 క్వింటాళ్లు, 27వ తేదీన 10 58 కింటాళ్లు, 28వ తేదీన 674 కింటాళ్లు, 30వ తేదీన 1240 క్వింటాళ్లు, 31వ తేదీన 604 కింటాళ్లు, ఫిబ్రవరి 3వ తేదీన 1355 క్వింటాళ్లు, 4వ తేదీన 951 క్వింటాళ్లు, 5వ తేదీన 1190 కింటాళ్లు, 6వతేదీన 1563 క్వింటాళ్లు మిర్చి మార్కెట్‌కు వచ్చింది. మొత్తం 9599 క్వింటాళ్ల మిర్చి రాగా రైతులు క్వింటాకు రూ.12000 చొప్పున అమ్ముకున్నారు. క్వింటాకు రూ.10వేల నష్టం చొప్పున జిల్లావ్యాప్తంగా రైతులు రూ.9కోట్ల59లక్షల90వేలు నష్టపోయారు.





మా వల్ల కావట్లేదంటున్న రైతులు

సారవంతమైన మిర్చికి అనుకూలమైన భూములు దండిగా ఉన్నాయని, కానీ ఏటేటా ధరలు పడిపోతున్నాయి ఆదాయం రాక అప్పుల పాలవుతున్నామని, మిర్చి సాగు మాతో కావట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో ఆరుగాలం శ్రమించి అష్టకష్టాలు పడి పండించిన పంటను దళారులకు అడ్డికి పావు సేరు అమ్ముకోలేక కన్నీటి పర్యంతమవుతున్నామని చెబుతున్నారు. మార్కెట్‌లో వ్యాపారులు సిండికేట్ అయ్యి రైతులను దోపిడీ చేస్తున్నారని, మార్కెట్‌కు వచ్చిన వ్యాపారులు లాట్లను పంచుకొని ఒకరికొకరు పోటీ పడకుండా రాజీ పడుతూ సిండికేట్ అయ్యి దోపిడీ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారులు సైతం కానరావడం లేదని వాపోతున్నారు. దీంతో రైతులు ఎవరికీ చెప్పుకోవాలో తెలియక దుఃఖం మింగుకుంటూ మిర్చి పంటను అమ్ముకొని ఏడుస్తూ ఇంటిదారి పడుతున్న దుస్థితి నెలకొంది.

రూ.3, లక్షల నష్టం వచ్చింది : ముత్యాల వీరన్న, రైతు



మూడు ఎకరాల మిర్చి సాగు చేస్తే రూ. 3,00,000 పెట్టుబడి అయింది. కేవలం ఇప్పటికీ 8క్వింటాళ్ల మాత్రమే దిగుబడి రాగా రూ. లక్ష మాత్రమే ఆదాయం వచ్చింది. రూ. 3లక్షల నష్టం వచ్చి అప్పు మిగిలింది. చేసిన కష్టం కూడా అందులోకి పోయింది.

పెట్టుబడి కోసం అప్పులు చేశా : గుగులోతు వెంకన్న, రైతు



మిర్చి సాగు పెట్టుబడి కోసం లక్ష రూపాయలు అప్పు చేశాను. 25 గుంటల మిర్చి సాగుకు రూ. లక్ష అప్పు అయింది. కేవలం మూడు బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చింది. అప్పు తీర్చే మార్గం కనిపించడం లేదు. ప్రభుత్వం ఆదుకోవాలి.

కష్టం కూడా మిగల్లేదు : బానోత్ చామల, రైతు



మిర్చి రైతు కోసం కష్టపడ్డ కష్టం కూడా మిగల్లేదు రోజువారి కూలికి పోయిన డబ్బులు వచ్చాయి నచ్చిన నమ్ముకుని నట్టేట మునిగాను 20 గుంటలు సాగు చేస్తే లక్ష రూపాయలు పెట్టుబడి అయింది 30 వేల రూపాయల మాత్రమే దిగుబడి వచ్చింది చేసిన కష్టం కూడా మిగల్లేదు.

సేవాలాల్ జయంతి వేడుకల్లో ఉద్రిక్తత

- ఎమ్మెల్యే వర్సెస్ మాజీ ఎమ్మెల్యే
- పోటాపోటీగా ప్రదర్శన ర్యాలీలు
- ఎన్నికల కోడ్ అంటూ సభ రద్దు
- శంకర్ నాయక్‌ను అడ్డుకున్న పోలీసులు
- భారీ పోలీసు బలగాల మధ్య వేడుకలు
- సేవాలాల్ చూపిన సన్మార్గం నడవాలి ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్
- దమ్ముంటే రాజీనామా చేసి గెలువు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

గోరు బంజారాల ఆరాధ్య దైవం సంతు శ్రీసేవాలాల్ 286జయంతి వేడుకల సందర్భంగా శనివారం మహబూబాబాద్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పరస్పరం విమర్శలు చేసుకున్నారు. పోలీసులు భారీ బందోబస్తు మధ్య వేడుకలు నిర్వహించారు. మహబూబాబాద్ పట్టణ శివారు అనంతారం గ్రామంలో ఉన్న సంతు శ్రీసేవాలాల్ మందిరం వద్ద నుంచి మానుకోట తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆ గుడి తానే నిర్మించానని, తానే తొలి పూజలు నిర్వహిస్తానంటూ ఎల్ఐసి ఆఫీస్ వద్ద ఉన్న తన నివాస గృహం నుంచి మందిర వద్దకు వెళుతుండగా పోలీస్‌స్టేషన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. శాంతిభద్రతల సమస్య వస్తుందంటూ పోలీసులు శంకర్‌నాయక్‌ను, ఆయన అనుచరులను ముందుకు పోనివ్వలేదు. ఈ క్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ బంజారా సంఘాలతో కలిసి ర్యాలీగా సేవాలాల్ మందిరానికి చేరుకున్నారు. ప్రశాంతంగా పూజలు నిర్వహించుకుని బయటికి వచ్చిన తర్వాత శంకర్‌నాయక్ వర్గీయులను వదిలిపెట్టారు.అనంతరం శంకర్‌నాయక్ వెళ్లి పూజలు నిర్వహించారు. ఇరువర్గాలు ర్యాలీలు నిర్వహించగా పోలీసులు శాంతిభద్రతల సమస్యను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల్ కోడ్ ఉందంటూ సేవాలాల్ సభను రద్దు చేశారు.





వచ్చే జయంతి నాటికి మందిరం పూర్తి చేయిస్తా

అనంతారం శివారులో ఉన్న సేవాలాల్ మందిరం అసంపూర్తిగా ఉందని, వచ్చే జయంతి నాటికి మందిరం పూర్తి చేసి గిరిజన ప్రజలకు అంకితం చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అన్నారు. మహనీయుడు సేవలాల్‌ను స్ఫూర్తి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.కొంతమంది భూకబ్జాలు చేస్తూ అరాచకాలు చేస్తూ దేవుని పేరుతో గిరిజన మోసం చేస్తున్నారని విమర్శించారు. వారి అరాచకాన్ని అడ్డుకుంటామని, ఆ స్థలాన్ని గిరిజన జాతికి అంకితం చేస్తానని అన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

దమ్ముంటే రాజీనామా చెయ్

తాను సొంతంగా చెమటోడ్చి ఇచ్చి నిర్మించిన సేవాలాల్ మందిరానికి తనను వెళ్లకుండా పోలీసుల అడ్డుకోవడం శోచనీయమని మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ విమర్శించారు. పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తున్నారని, ఎమ్మెల్యే చెప్పినట్లుగా వింటున్నారని ఆరోపించారు. మానుకోటలో నేరాలు-ఘోరాలు జరుగుతున్నాయని, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్‌కు దమ్ముంటే రాజీనామా చేసి పోటీ చేయాలని ఆయన మళ్లీ గెలిస్తే తాను రాజకీయ సన్యాసం చేస్తానని శంకర్‌నాయక్ సవాల్ విసిరారు.

మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

రేషన్‌కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ

ప్రజలు సహకరించాలి : ఈడీఎం ప్రశాంత్

నవతెలంగాణ-బయ్యారం

కొత్త రేషన్‌కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ అని ప్రజలు సహకరించాలని ఈడీఎం ప్రశాంత్ అన్నారు. శనివారం ఈ డిస్టిక్ మేనేజర్ ప్రశాంత్, టీజీటీఎస్ డి.ఎం రఘుపతి మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రం వద్ద గల ప్రభుత్వ ఈ సేవ సెంటర్‌ను, బయ్యారం మండలంలోని మీ సేవా కేంద్రాలను, ఆధార్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మీసేవ ఆపరేటర్లందరూ వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వచ్చే ప్రజల వద్ద నుండి అదనపు రుసుములు వసూలు చేయకూడదని, మీ సేవ కేంద్రానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నిర్ణీత రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మీసేవ కేంద్రాలలో ఏదైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1100కి ఫోన్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.



'వికాస్'లో బ్లూ కలర్ డే వేడుకలు

- కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్

నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రంలోని వికాస్ హై స్కూల్ లో ప్రీ ప్రైమరీ విద్యార్థులకి బ్లూ కలర్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బ్లూ కలర్ డ్రెస్సులు, బ్లూ కలర్ కాస్ట్యూమ్స్, బ్లూ కలర్‌లో ఉండే బొమ్మలు, వివిధ రకాల వస్తువులను ప్రదర్శించి బ్లూ కలర్ థీమ్‌ను నేర్చుకున్నారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, పద్యాలు, పాటలతో పాఠశాల ప్రాంగణం మారుమోగింది. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందించే కార్యక్రమాలు వికాస్ పాఠశాలలో నిరంతరం జరుగుతూనే ఉంటాయని, విద్యార్థులకు మనోల్లాసాన్ని, ఆరోగ్యాన్ని, చదువుపై శ్రద్ధని పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కెవి రెడ్డి, ప్రిన్సిపల్ వేణుమాధవ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగరాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సరిత

నవతెలంగాణ-పెద్దవంగర

విద్యార్థులు, మహిళలు సమాజంలో అమలులో ఉన్న చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ మట్ట సరిత అన్నారు. శనివారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, పెద్దవంగర జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరినీ చదువు ఒక్కటే ఉన్నతులుగా తీర్చిదిద్దుతుందన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. న్యాయం అందరికి సమానమేనని, ధనిక, పేద, కులం, మతం అనే తేడాలు లేవని తెలిపారు. న్యాయ సేవాధికార చట్టం పేదలకు, బాలలకు, మహిళలకు, కల్పిస్తున్న ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే మంచి సమాజాన్ని నిర్మించుకోగలమన్నారు. కేసుల విషయంలో పరస్పర అంగీకారంతో రాజీ మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. తద్వారా సత్వర న్యాయం అందుతుందని చెప్పారు. సమాజంలోని సామాజిక రుగ్మతలపై ప్రజలను చైతన్యపర్చాలన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి గంగారపు స్రవంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సీఆర్పీల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల అసోసియేట్ అధ్యక్షులు వెల్తురు మల్లేశం

నవతెలంగాణ-తొర్రూరు

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీఆర్పీల కుటుంబాలకు ప్రభుత్వం రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల అసోసియేట్ అధ్యక్షులు వెల్తూరి మల్లేశం డిమాండ్ చేశారు. శనివారం తొర్రూరు కార్యాలయంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలో సిఆర్పీలుగా పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు అకాల మరణం చెందారని, వారి ఆత్మ శాంతించాలని మౌనం పాటించినట్టు తెలిపారు. వారి కుటుంబంలో ఒక్కరికి ప్రభు త్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు, సీఆర్పీలు మిట్టకుల కల్పన, వీణ పాల్గొన్నారు.



స్ట్రీట్ వెండర్స్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని చిరువ్యాపారం చేసుకుని జీవనాన్ని సాగిస్తున్న స్ట్రీట్ వెండర్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ఆదుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి, జల్లే జయరాజు సిఐటియు సీనియర్ నాయకులు చాగంటి కిషన్ డిమాండ్ చేశారు. శనివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో వాంకుడోత్ అంజారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. స్ట్రీట్ వెండర్స్‌కు వ్యాపార నిమిత్తం ప్రత్యేక స్థలం కేటాయించాలని అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వాంకుడోత్ అంజారి, కార్యదర్శిగా భానోతు శ్రీను, ఉపాధ్యక్షులుగా అజ్మీరఅనిల్, కోశాధికారిగా ఎలేందర్, సహాయ కార్యదర్శులు బానోతు రాజు, బాదావత్ సూర్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యాకయ్య భూక్య లక్ష్మి వాంకుడోత్ చంద్రబాను బోడ పద్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఏరియా ఆస్పత్రిని సీఎండీ తనిఖీ



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

కార్మిక చైతన్య యాత్రలో భాగంగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం నాయక్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాజువాలిటీ, పురుషుల వార్డులలో రోగుల వద్దకు వెళ్లి అందుతున్న వైద్య సౌ కర్యాలపై ఆరా తీశారు. అనంతరం ఐసీయు లోకి వెళ్లి స్టాఫ్ వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి సరిపడా మందులు, సౌకర్యాలు ఉన్నాయా? లేవా? అని ఆరా చేశారు. ఆయన వెంట ఏరియా జీఎం రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్లు గోపి, హరి ప్రసాద్ ఉన్నారు.

ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శన



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను శనివారం ఎంపీడీఓ శ్యాంసుందర్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించారు. జాబితాపై త్వరలో మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. పార్టీల నాయకులు సమావేశంలో పాల్గొని పోలింగ్ కేంద్రాల జాబితాపై అభ్యంతరాలు తెలుపాలన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు సమావేశంలో పాల్గొనాలని ఎంపీడీఓ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మహేందర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గిరిజన సహకార సంఘం డైరెక్టర్ల పదవి కోసం

11మంది నామినేషన్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ గిరిజన సహకార సంఘం మార్కెటింగ్ సొసైటీ ఐదుగురు డైరెక్టర్ల కోసం 13వ తారీకు నుండి 15వ తేదీ వరకు 11 మంది నామినేషన్ దాఖలు చేసినట్టు ఎన్నికల అధికారి శైలజ శనివారం తెలిపారు. ఈనెల 24న జరగనున్న ఐదు మంది డైరెక్ట్ ల కోసం ఎన్నిక జరగనున్న సందర్భంగా 11 మంది నామినేషన్లు దాఖలు చేసినట్టు ఆమె పేర్కొన్నారు. నామినేషన్ దాఖలు చేసిన వారు బుచ్చక్క బూర్గుడెం తోలేమి శ్రీనివాస్, పలిమెల కే రామయ్య మహాదేవపూర్ రామినేని వెంకటరాజం, మహాముత్తారం తైనేని లక్ష్మయ్య మాదారం గడ్డం లచ్చయ్య, కొయ్యూరు మేకల శంకరమ్మ, సూరారం పెద్దిరాజు బోడయ్య గూడెం పులిసే సమ్మయ్య కనుకునూరు గాదె గట్టయ్య రుద్రారం నామినేషన్ దాఖలు చేసినట్టు ఎన్నికల అధికారి తెలిపారు. మొత్తం ఓటర్లు 1086 ఓటు హక్కును వినియోగించుకుంటారని పేర్కొన్నారు.



నిరుపేద కుటుంబానికి అండగా జయశంకర్ ఫౌండేషన్

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం భగిర్తిపేట గ్రామానికి చెందిన బొచ్చు దినేష్‌కు ఉండడానికి ఇల్లు లేదు. బతుకుదెరువు నిమిత్తం హనుమకొండకు వెళ్లి అద్దె ఇంట్లో ఉంటూ డ్రైవింగ్ పనిచేస్తూ భార్య పిల్లల్ని పోషించుకుంటున్నాడు. ఇటవల అనారోగ్యంతో దినేష్ చనిపోయాడు. దీంతో రూమ్ రెంటుకు ఇచ్చిన వాళ్లు ఇక్కడ శవాన్ని ఉంచొద్దని చెప్పడంతో దినేష్ భార్య ఏడుస్తూ ఇద్దరి పిల్లల్ని పట్టుకొని అతని శవాన్ని తమ సొంత గ్రామమైన భగిర్తిపేటకు తీసుకొచ్చి శవాన్ని వేయడానికి కూడా ఇల్లు లేదు. దీంతో వారికి ఉన్న కొంత స్థలంలో టెంట్ వేసి అతని శవాన్ని అక్కడనుండే తీసుకువెళ్లి దహనసంస్కారం చేశారు. ఉండడానికి ఇల్లు లేక తినడానికి బియ్యం లేక మృతుడి కుటుంబీకులు టెంట్ కిందనే ఉంటున్నారు. మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వారి పిల్లల్ని కూడా చదివిపిస్తానని భరోసా కల్పించారు. ఫౌండేషన్ జాయింట్ సెక్రెటరీ కొత్తపల్లి రాజు, యూత్ ఇన్‌చార్జి చింతకింది రాజు, నేర్పాటి అశోక్, నాగరాజ్, తదితర సభ్యులు పాల్గొన్నారు.



50 ఆకుల తునికాకు కట్టకు రూ.6 ప్రకటించాలి

- యువైఏప్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

50 ఆకుల తునికాకు ఒక కట్టకు ధర రూ.6 ప్రకటించాలని యువైఏప్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్,సభ్యుడు దెయ్యం పోచయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో మాట్లాడారు ఏజెన్సీ ప్రాంతంలో రెండోవ పంటగా తునికాకు ఆదివాసీలకు జీవనాధారంగా ఉంటుందన్నారు.ప్రతి ఏటా ఫిబ్రవరి కంటే ముందే మొడెం కొట్టించే పనులు ప్రారంభించేవారని తెలిపారు. ఆకు నాణ్యత తదితర విషయాలలో ముందుచూపుతో జరిగే పనులు నేడు పాలక ప్రభుత్వాలు వాటిని విస్మరించి ఇంతవరకు టెండర్లనే పిలవకపోవడం శోచనీయమన్నారు. యుద్ధ ప్రాతిపదికన సకాలంలో టెండర్లను పిలిచి తునికాకు సేకరణ చేయాలని డిమాండ్ చేశారు. యాభై ఆకుల తునికాకు ఒక కట్టకు ఆరు రూపాయలు ధర నిరయించాలని, గతం కంటే ఉల్టా పల్టా కాలేదార్ కమిషన్ తదితర విషయాలలో 30శాతం అదనంగా ఇవ్వాలన్నారు. ఆకు సేకరణ క్రమంలో వడదెబ్బతో ప్రాణాలు కోల్పోయిన తునికాకు కూలీలకు రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత పెండింగ్ బోనసులను తునికాకు కూలీలకు సత్వరమే అందించాలని, తద్వారా ఏజెన్సీ ఆదివాసీ కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే తునికాకు కూలీలు పోరాటం చేస్తామని హెచ్చరించారు.



అమర వీరులకు ఘన నివాళి

నవతెలంగాణ-మల్హర్‌రావు

జమ్మూకాశ్మీర్ జాతీయ రహదారి పుల్వామా 2019 ఫిబ్రవరి 14న ముష్కరుల ఆత్మాహుతి దాడిలో అమరులైన సిఆర్ పిఏఫ్ జవాన్లకు కాంగ్రెస్ పార్టీ యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పెద్దతూండ్ల,గాదంపల్లి గ్రామాల యువకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువకులు నరేష్,ప్రశాంత్, జగన్, సమ్మయ్య, చరణ్, తేజ, రవితేజ, లడ్డు, రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

- టేకుమట్ల మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ టేకుమట్ల మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై కాంగ్రెస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏఆర్‌ఎంఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంను పునర్నిర్మాణం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు నీతి నిజాయితీ గల కార్యకర్తలను గుర్తించి తగిన గుర్తింపు ఇస్తుందని చెప్పారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త గెలుపు కోసం ప్రయత్నం చేయాలని, కాంగ్రెస్ జెండా ఎగరాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని అన్నారు. పాత, కొత్త అని తేడా లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మాజీ జెడ్పీటీసి పులి తిరుపతిరెడ్డి, జిల్లా, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్ గారు పోచమ్మ గుడిని తొలగించకండి

- ములుగు పట్టణ ప్రజల వేడుకోలు



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న పోచమ్మ గుడిని అభివృద్ధి పేరిట కూల్చివేయడం తగదని ములుగు గ్రామ ప్రజలు శనివారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామ దేవతగా వెలిసిన పోచమ్మ తల్లి గుడి ప్రజలకు ఆశీర్వాదం ఇస్తూ అమ్మ దయతో ప్రజలు క్షేమంగా ఉంటున్నారని, అలాంటి గుడిని అధికారులు తొలగిస్తామనడం సబబుకాదన్నారు. పట్టణ కేంద్రంలో ఉన్న ప్రజలు పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో దినదిన అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. గుడిని తొలగిస్తామనడం బాధాకరంగా ఉందన్నారు. ఊరు పుట్టినప్పటి నుండి ఉన్న పోచమ్మ గుడిని ప్రజలు ఆరాధిస్తుంటారని అన్నారు. గ్రామ శ్రేయస్సు కోరుతూ యధావిధిగా పోచమ్మ గుడి అక్కడే ఉండాలని కోరారు. తాత ముత్తాతల నుండి బస్టాండ్ సమీపంలో ఉన్న పోచమ్మ గుడిని కొలుచుకోవడం ఇక్కడి ప్రజల సంస్కృతి, సాంప్రదాయమన్నారు. ఆ గుడిని తొలగిస్తామంటే ఊరుకునేది లేదని ఆరోపించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు మంత్రి ధనసరి అనసూయ సీతక్కను కూడా కలిసి గుడి తొలగించకూడదని కోరుతామన్నారు. పోచమ్మ గుడిని తొలగించే ఆలోచన మార్చుకోకపోతే రాబోవు రోజుల్లో ఆందోళనకు సిద్ధమవుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎరువ పూర్ణచందర్, నేరళ్ల శంకర్, రేసోజు శ్రీధర్, డోలి రమేష్, కూన సుదర్శన్, గాదం కుమార్, యాసం రవి కుమార్, ఎలకతుర్తి రాజన్న, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు తప్పవు

- భూపాలపల్లి ఎమ్మార్వో శ్రీనివాసు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అధిక రుసుము వసూలు చేసే మీ సేవ కేంద్రాలపై కఠిన చర్యలు అమలు చేస్తామని శనివారం భూపాలపల్లి ఎమ్మార్వో శ్రీనివాసు ఒక ప్రకటనలో తెలిపారు. మండలములోని ప్రజల అవసరం నిమిత్తం సంబంధిత కమ్యూనిటీ, ఆధాయము, నివాసము, లేట్ రిజిస్ట్రేషన్ బర్త్ లేట్ రిజిస్ట్రేషన్, డెత్ సర్టిఫికేట్, ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికేట్, కళ్యాణలక్ష్మి, షాధి ముభారక్ ధరఖాస్తు, భూమి రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్, ధరణి మాడ్యూల్ నందు ధరఖాస్తులు, రేషన్ కార్డ్స్ ధరఖాస్తు లకు భూపాలపల్లిలోని మీసేవ సర్వీస్ సెంటర్ల లో ధర ఖాస్తు చేసినప్పుడు నిర్ధారించిన రుసుములు కా కుండా అదనంగా డబ్బులు వసూలు చేసినా, ఎవరైనా దళారులు,మధ్యవర్తులు కానీ తహశీల్దార్ కార్యాలయంలో పని చెపిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసినా భూపాలపల్లి తహశీల్దార్ కార్యాల యంలోని తహశీల్దార్, నాయబ్ తహశీల్దాంకు గానీ, ఇతర కార్యాలయ సిబ్బందిని కలిసి తెలపా లని కోరారు. అటువంటి మీసేవ సర్వీస్ సెంటర్ల పై చర్యలు, దళారులు ఎవరైనా పనులు చేయిస్తా మని చెప్పి డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం పోరాట ఫలితమే తూనికాకు టెండర్లకు ఆహ్వానం

- సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్



నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం పోరాట ఫలితంగానే రాష్ట్రంలో తునికాకు టెండర్లను ప్రభుత్వం ఆహ్వానించిందని తునికాకు సేకరణదారులకు ఉపాధి దొరకబోతుందని సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి నెల అయిపోయిన తునికాకు కొనుగోలు టెండర్లను పిలవకపోవడంతో సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ అరణ్య భవన్ ఎదుట ధర్నా నిర్వహించి సిసిఎఫ్ డోబ్రేరియల్‌కు మెమోరాండం ఇచ్చినట్టు గుర్తు చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి చేయడం ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చి తునికాకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్టు తెలియజేసిందని అన్నారు. మూడు విడుతలుగా టెండర్లు ఆహ్వానించినట్టు పేర్కొన్నారు. ఫిబ్రవరి 24 టెండర్ పిలవగా ఫిబ్రవరి 28న చివరి తేదీ, అదేరోజు టెండర్ ఓపెనింగ్ అన్నారు. రెండో విడత మార్చి 6న టెండర్, మార్చి 11చివరితేదీ, అదేరోజు టెండర్ ఓపెనింగ్ ఉంటుందన్నిరు. మూడో విడత మార్చి 17 టెండర్ పిలిచి 21 చవరి తేదీ అని, అదేరోజు టెండర్ ఓపెనింగ్ ఉంటుందన్నారు. 14 ఏజెన్సీ జిల్లాల్లో 196 యూనిట్ల పరిధిలోని గిరిజనులు ఇతర పేదలు వరి తర్వాత రెండో పంటగా తునికాకు సేకరణపై ఆరు లక్షలకు పైగా, బీడీ పరిశ్రమపై ఏడు లక్షల మందికి పైగా ఆధారపడి జీవనం సాగిస్తున్నారని గుర్తు చేశారు. తునికి పంట నిర్లక్ష్యానికి గురవుతోందన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని తూట్లు పొడుస్తూ, చిన్న తరహా అటవీ ఉత్పత్తుల సేకరణకు కూడా అడ్డుపడడం దారుణమని మండిపడ్డారు. కార్పొరేట్లకు అడవులను కట్టబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఆదివాసులను పాలకులు క్రమంగా అడవులకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు. ఫిబ్రవరి మొదటి వారంలోని పోలింగ్ కొమ్మకొట్టే ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉండగా చేయలేదు, ఇప్పటికైనా వెంటనే (ప్రూనింగ్) కొమ్మకొట్టే ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. నాలుగేళ్లుగా పెండింగ్ రూ.18కోట్లు తునికాకు సేకరణదారులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తునికాకు సేకరణ దారులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. 50 ఆకుల కట్ట రేటు రూ.6కు పెంచాలని అన్నారు. లోడింగ్ అన్లోడింగ్ చార్జీలు, కళ్ళేదారుల కమిషన్ పెంచాలని డిమాండ్ చేశారు.

సేవాలాల్ మహారాజ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి



నవతెలంగాణ-మల్హర్‌రావు

విద్యార్థులు సేవాలాల్ మహారాజ్ ను సూర్తిగా తీసుకొని,ఆయన అడుగుజాడల్లో నడవాలని మహా ముత్తారం మండలం ములుగుపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి అన్నారు. సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించి, సేవాలాల్ చిత్రపటానికి ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడారు సేవ సామరస్యత సమత కలగలపిన వ్యక్తిత్వం సేవలాల్ మహారాజ్ అని, వారు చూపిన మార్గంలో విద్యార్థుల నడవాలని సమ సమాజ నిర్మాణానికి తోడ్పడాలని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు అనిల్ నాయక్ ను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాస రాజేంద్రప్రసాద్, చంద్రకళ, పెనుకుల యాదగిరి, సుధాకర్ రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

దామెర బాబురావును ఆదరించాలి

- ధర్మ టీచర్స్ యూనిటీ నాయకులు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బిసి, ఎస్సీ, ఎస్టీ, డిఎఫ్‌సి 90శాతం ప్రజల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి అభ్యర్థి బాబూరావును వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్ల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో గెలిపించాలని ధర్మ టీచర్స్ యూనిటీ నాయకులు శ్యాంసుందర్, సురేష్ కోరారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని టీచర్లను ఇంటింటికి వెళ్లి వారిని కలిసి ఈనెల జరగబోయే ఈనెల 27 జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి దామర బాబురావుతో కలిసి వారు మాట్లాడారు. తనను గెలిపిస్తే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మా టీచర్స్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ బొల్లే సాంబయ్య,హనుమకొండ జిల్లా డిటియు కన్వీనర్ సంజీవ్,భూపాలపల్లి జిల్లా డిటియు అధ్యక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్, నాయకులు మురళి,జగన్ పాల్గొన్నారు.



ఏటూరునాగారంలో ఎస్సీ, బీసీ ఎస్ఎంఎస్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఏటూరునాగారం మండల కేంద్రంలో ఎస్సీ, బీసీ ఎస్ఎంఎస్ హాస్టల్స్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షుడు జాగటి రవితేజ అన్నారు. శనివారం మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ మండల కమిటీ సమావేశం జరిగింది. బట్టు స్వామి అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథిగా రవితేజ హాజరై మాట్లాడుతూ ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ఆరు మండలాలు ఉన్నాయన్నారు. మండలంలో ఉన్న డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు సమయానికి బస్సు సౌకర్యం లేదన్నారు. డివిజన్ కేంద్రంలో, ప్రభుత్వ జూనియర్,డిగ్రీ, ఐటిఐ కళాశాలలు ఉన్నా గాని విద్యార్థులకు ఎస్ఎంఎస్ హాస్టల్ లేకపోవడం వల్ల వసతి లేక విద్య అందక చదువు దూరమవుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్ ఉపకారవేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింగరావు, వెంకటేష్ పాల్గొన్నారు.



నేషనల్ మెరిట్ కం మీన్స్ స్కాలర్షిప్‌కు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి మోడల్ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు నేషనల్ మెరిట్ కం మీన్స్ స్కాలర్షిప్‌కు ఎంపికయ్యారని మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ గండు కుమార్ తెలిపారు. శనివారం మోడల్ పాఠశాలలో స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. చల్వాయి మోడల్ స్కూల్ ఎనిమిదో తరగతికి చెందిన పోరెడ్డి రక్షిత, జరుపుల వర్షిని శ్రీవల్లిక అనే ముగ్గురు విద్యార్థులు 2024 డిసెంబరు, జనవరిలో జరిగిన నేషనల్ మెరిట్ కం మీన్స్ స్కాలర్షిప్ పరీక్ష ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు హారిక మురళీకృష్ణ, ఎగ్జామినేషన్ బ్రాంచ్ రమేష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను సత్కరించారు. జాతీయస్థాయి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న మోడల్ స్కూల్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని పిల్లల తల్లిదండ్రులు మోడల్ స్కూలలో అడ్మిషన్ పొందాలని సూచించారు.



వాలీబాల్, నెట్ బహూకరణ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్‌లో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అదేశాల మేరకు శనివారం మహాదేవపూర్ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు వాలీబాల్, నెట్‌ను పిఏసిఎస్ (పాక్స్) చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి బహుకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోట రాజబాపు ,పాక్స్ మాజీ చైర్మన్ ఎనమండ్ర వామన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ ,కాంగ్రెస్ సీనియర్ యూత్ నాయకులు కటకం అశోక్ , కాంగ్రెస్ నాయకులు కోట సమ్మయ్య , జిల్లా అధికార ప్రతినిధి బుర్రి శివరాజు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

మండల కేంద్రంలోని గిరిజన గురుకుల క్రీడా పాఠశాల, కళాశాల ఆవరణలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించా రు. కళాశాలలోని అధ్యాపకులు, టీచర్లు, ఉపాధ్యాయులతోపాటు ప్రిన్సి పాల్ శ్రీనివాస్‌రెడ్డి సేవాలాల్ చిత్ర పటానికి పూలమాల వేసి ప్రత్యేక ప్రసా దాన్ని తయారు చేసి పంపిణీ చేశారు. దీంతో సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. సేవాలాల్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వసంత శ్రీనివాసుకు మంత్రి సన్మానం

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

నూతనంగా ఎన్నికైన రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ను మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ సచివాలయంలో ఘనంగా సన్మానించారు. శ్రీనివాస్ డైరెక్టర్గా ఎంపికైన సందర్భంగా రాష్ట్ర రోడ్లు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నంప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రి శ్రీనివాస్ కు పలు సూచనలు చేశారు. రవాణా సేవల్లో ప్రజలకు తలెత్తే సమస్యలపై చొరవ చూపాలన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో ముందుండాలన్నారు.ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. కాగా శ్రీనివాస్ ములుగు జిల్లా లోని మారుమూల గ్రామాల్లో రవాణా సౌకర్యం కొరవడిన గ్రామాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కొన్నిప్రాంతాలకు రోడ్లు సౌకర్యం సరిగా లేదన్నారు. రవాణా సౌకర్యం కొరబడిందని, బస్ సర్వీస్ లను ప్రాంతాలకు కొనసాగించాలని తెలిపారు. అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి తన వంతుగా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు

నవతెలంగాణ వరంగల్



లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠినమైన చర్యలు తప్పవని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో శనివారం పీసీపీ ఎన్ డీటీ డిస్టిక్ లెవెల్ అడ్వైజరి కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు గారి అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని వాటిని నిర్వహించిన వారు ప్రోత్సహించిన వారు ఉంటే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఆయా స్కానింగ్ కేంద్రాలను సీజ్ చేస్తాము అని హెచ్చరించారు. ప్రతీ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు ప్రతీ నెల 5న ఫామ్ ఎఫ్ నివే దికలను సమర్పించాలి అని అన్నారు. స్కానింగ్ కేంద్రాలలో ఎవరైనా రేడియోలోజిస్ట్, గైనకాలజిస్టు మారిన క్రమములో జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి సమాచారం అందించాలని సూచించారు. ప్ర భుత్వం నిబంధనల ప్రకారం స్కానింగ్ కేంద్రాలు నిర్వహించాలి అని ఆదేశించారు. ఈ సమావేశము డిప్యూటీ డీ ఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం ఫిబ్రవరి 16, 2025 www.navatelangana.com



ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.



బాధితుడికి మాజీ సర్పంచ్ చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోరుగుట్ట తండాకు చెందిన బానోత్ రవి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్థికంగా నష్టపోయారు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బానోత్ వెంకన్ననాయక్ బాధితుడిని పరామర్శించి ఆయనకు మనో ధైర్యం కల్పించారు.అనంతరం రూ.15వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మోహన్ నాయక్, వెంకటేష్, దేవేందర్, నర్సింహా, రవీందర్, శ్రీనివాస్, దాడి లింగయ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

వెలమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని చింతనెక్కొండలో శనివారం వెలమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సంఘానికి గౌరవ అధ్యక్షులుగా చెవులపెల్లి చలపతి రావు, అధ్యక్షులుగా పల్లేపాటి రాంచందర్ రావు, ఉపాధ్యక్షులుగా నాగినేని వేంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శిగా జూలపెల్లి మోహన్ రావు, సహాయ కార్యదర్శిగా సూరినేని సుధీర్‌రావు, కోశాధికారులుగా పేరాల దేవేందర్‌రావు, జూలపెల్లి వేంకటేశ్వరరావు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రామచందర్‌కు టీఏఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ సోదరుడైన వలందాస్ రామచందర్ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో గాయపడి హనుమకొండలో రోహిణి హాస్పిటల్‌లో ప్రస్తుతం చికిత్స పొందుతున్న వల్లందాస్ రామచందర్‌ను శనివారం తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు పరమర్శించి ప్రమాదం జరిగిన విషయాలు అడిగి తెలుసుకొని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, మహిళా రాష్ట్ర నాయకురాలు కంజర్ల మహాశ్రీ, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల మహేష్, జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తత్వవేత్త సేవాలాల్ మహారాజ్

బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జ్ తేజావత్ అభినాయక్

నవతెలంగాణ-మరిపెడ

సామాజిక తత్వవేత్త గిరిజనులకు ఆదివాసి గిరిజనుల లంబాడీల ఐదవ గురువు సద్గురువు సేవాలాల్ మహారాజా అని బహుజన సమాజ్ పార్టీ మహబూబాద్ జిల్లా ఇన్చార్జ్ తేజవత్ అభి నాయక్ అన్నారు. శనివారం మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షులు జినక కష్ణ మూర్తి ఆధ్వర్యం లో బహుజన నాయకుడు మహావీర్, సామాజిక తత్వవేత్త, ఆదివాసి గిరిజన లంబాడీల ఐదవ గురువు సద్గురువు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా తేజావత్ అభినాయక్ పాల్గొనిమాట్లాడుతూ గోల్కొండ కోట మీద జెండా వేగుర వేయాలన్నారు, ఎర్ర కోట మీద జెండా వేగుర వేయాలన్నారు. గోరూర్ గోర్ వట్ ను స్థాపించాలని తన ఏడో తరానికి పిలుపు ఇచిన సద్గురువు సేవాలాల్ మహారాజా అన్నారు.కార్యక్రమంలో మండల సెక్రెటరీ గూగులోత్ మోహన్, వెంకట్ తండా పంచాయతీ సలహాదారులు గుగులోత్ లింగ నాయక్ , మల్సూర్, వీరన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : జిల్లా కేంద్రంలోని సాంక్రియతండాలో తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) ఆధ్వర్యంలో సోమవారం శ్రీసంత్ సేవలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు సందర్భంగా నిర్వహించారు. శ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి బానోత్ వెంకన్ననాయక్, భూక్యహరినాయక్ పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో హక్కుల కోసం ఐక్యంగా కలిసి సాధించుకు కోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం నాయకులు నునావత్ గణేష్, భూక్య రాము, బానోత్ బుజ్జి, భూక్య సక్రి, భూక్య శాంతి, నునావత్ బుజ్జి, బాదావత్ మాలి పాల్గొన్నారు.



గూడూరు : మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్‌లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా నునావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ తను బాల్యం నుండి బ్రహ్మచారిగా ఉంటూ బంజార సమాజం కోసం, జంతుబలి, మద్యం, ఇతర వ్యసనాల పట్ల దూరంగా ఉండి, జగదాంబ మాతను కొలవాలని బంజారాలకు హిత బోధ చేసే వారని కొనియాడారు. కమిటీ అధ్యక్షులు అంగోత్ ధర్మ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బోధనలను ప్రతి బంజార పౌరులు పాటించాలని సూచించారు, ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి భూక్యా బాలు నాయక్, వాంకుడోత్ భరత్ నాయక్, వాల్యా నంద కన్నె గురుస్వామి, వంకుడోత్ గోపి నాద్, పుల్యా సాదు, వివేక్, వీరన్న, ఉపాధ్యాయులు శ్రీనివాస్, చందా, ఈరు,బంజార పాత్రికేయ మిత్రులు, లక్ష్మన్ నాయక్, రాజు నాయక్, నరసింహ నాయక్,సురేందర్ పాల్గొన్నారు.

బయ్యారం :మండల కేంద్రంలో సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి కార్యక్రమం, భారీ భోగ్ బండారో కార్యక్రమం సేవాలాల్ మహారాజ్ నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహబూబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ ఆంగోతు బిందు నాయక్ మాట్లాడారు. సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారాల ఆరాధ్య దైవమని, అతను హిందూ ధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహాను భావునిగా భావిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కంబాల ముసలయ్య, గంగుల సత్యనారాయణ, శంకర్ నాయక్, ఆంగోతు శ్రీకాంత్ నాయక్, భూక్య రవి నాయక్, జర్పుల శ్రీను నాయక్, వ్యవసాయ అధికారి రాంజీ, అజ్మీర కోటేశ్వరరావు నాయక్, బానోతు మురళి కష్ణ నాయక్, అజ్మీర సునీల్ నాయక్, గోపాల్ నాయక్, బానోతు లక్ష్మణ్ నాయక్, బానోతు రాజేష్ నాయక్, విక్రమ్ నాయక్, రవీందర్ నాయక్, బాబు నాయక్, అజ్మేరా రూప్లా, శ్రీకాంత్ నాయక్, రంగన్న నాయక్, లక్ష్మణ్ నాయక్, రమేష్ నాయక్, రాజేందర్ నాయక్ పాల్గొన్నారు.

గార్ల : మండల కేంద్రంలోని ఆర్‌టిసి బస్ స్టేషను ప్రాంగణంలో శ్రీ శ్రీ సద్గురు సేవా లాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాలను గిరిజన ప్రజాప్రతినిధులు, గిరిజన ఉద్యోగుల అధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సాంప్రదాయం ప్రకారం సేవా లాల్ మహరాజ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి భోగోభండారో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులకు సేవా లాల్ మహరాజ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్ లాల్,మాజీ సర్పంచ్ అజ్మీర బాన్సిలాల్, గిరిజన ఉద్యోగులు బానోత్ వీరు నాయక్, మాళోత్ శివ,జాటోత్ వీరన్న,వివిధ పార్టీల గిరిజన నాయకులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, భూక్య కాంతారావు, విశ్రాంత రైల్వే ఉద్యోగి భూక్య కస్నానాయక్,భూక్య నాగేశ్వరరావు, బానోత్ హతిరాం, బాలాజీ నాయక్,తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు భూక్య హరి నాయక్ తదితరులు ఉన్నారు.

లింగ్యా తండాలో అన్నదానం

సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా పుల్లూరు పంచాయతీ లింగ్యా తండా గ్రామంలో సేవలాల్ మహారాజ్ 286 జయంతి సందర్భంగా భోగి భండారం, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధారావత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుశీల బాయి, ఇల్లందు ఇన్ చార్జ్ స్వాతి బాయి పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ -నర్సంపేట



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పైసా గణేష్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి ఉందన్నారు. త్రాగునీటి సౌకర్యం మూత్రశాలలు నిర్మించాలని రాబోయేది వేసవికాలం కాబట్టి విద్యార్థులకు సరిపడా త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చల్లగా నీరును విద్యార్థులకు అందించడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన భోజనం అందించక పోవడం వల్ల విద్యార్థుల కొంతమంది తమ ఇండ్లలో నుంచి లంచ్ బాక్స్ తెచ్చుకుని తింటున్న పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులకు క్లాస్ రూములలో ఫ్యాన్ ల సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ పోస్టులను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జయేందర్ ,ప్రణయ్ ,వినయ్ సాయి, మణికంఠ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-వర్ధన్నపేట

మండలంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన తుళ్ల రవి ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షునిగా నియమితులైన సంద ర్భంగా పట్టణ ప్రధానకార్యదర్శి కొండేటి మధుకర్, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కందిక ఎల్ల స్వామి నియోజకవర్గ కేంద్రంలో శాలువాతో సత్కరించారు. ఈ సంద ర్భంగా మధుకర్ మాట్లాడుతూ, జిల్లాలో పేద బలహీన వర్గాలకు సమూచిత న్యాయం చేయాలని,ఉద్యోగ ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని వారికి జీవన భృతి కోసం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లభించే రుణాలు సకాలంలో అందించి వారికి సహాయ పడాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్ అధికార ప్రతినిధి కందిక ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.